# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 201 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | బుధవారం 10 సెప్టెంబర్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 201 10-09-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## అమరావతిలో మెగాకు రూ.713 కోట్ల ప్రాజెక్టు

అమరావతి సెప్టెంబర్ 09 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



రాజధాని అమరావతిలో పరిధిలో రోడ్లు, డ్రెయిన్లు, వాటర్ సౌకర్యం, సీవరేజ్, యుటిలిటీ డక్ట్, పవర్, ఐసిటి, ప్లాంటేషన్, లేఅవుట్ల అభివృద్ధికి సంబంధించి రూ.713 కోట్ల పనులు మెగా కంపెనీకి కేటాయించారు. ఈ మేరకు మంగళవారం పట్టణాభివృద్ధిశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ సురేష్‌కుమార్

- తరువాయి 2లో..



## నేపాల్ ప్రధాని కె.పి.శర్మ
# ఓలి రాజీనామా

**ఖాట్మండు :** నేపాల్ ప్రధాని కె.పి.శర్మ ఓలి మంగళవారం రాజీనామా చేశారు. వందలాది మంది ఆందోళనకారులు ప్రధాని కార్యాలయంలోకి ప్రవేశించడంతో కె.పి.శర్మ ఓలి రాజీనామా చేసినట్లు ఆయన సన్నిహితుడు ప్రకాష్ సిల్వాల్ తెలిపారు. భక్తపూర్‌లోని బాల్‌కోట్‌లో ఓలి నివాసానికి ఆందోళనకారులు నిప్పుపెట్టినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ ప్రాంతం ఖాట్మండుకు తూర్పున ఉంది. నిరసనకారులు అధ్యక్షుడు రామ్ చంద్ర పౌడెల్ వ్యక్తిగత నివాసానికి కూడా నిప్పంటించారు. ఆందోళనకారులు అధ్యక్షుని నివాసాన్ని ధ్వంసం చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. నేపాలీ మాజీ ప్రధానులు పుష్ప కమల్ దహల్ అలియాస్ ప్రచండ, షేర్ బహదూర్ దేవుబా, ఇంధన మంత్రి దీపక్ ఖడ్కా ఇళ్లను కూడా నిరసనకారులు ధ్వంసం చేశారు. నిరసనకారులు నేపాలీ పార్లమెంటు భవనాన్ని కూడా ధ్వంసం చేసి నిప్పంటించారు. నిరసనకారులు నేపాలీ కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ నేపాల్ (యూనిఫైడ్ మార్క్సిస్ట్-లెనినిస్ట్) కార్యాలయాలతో పాటు ఓలి పార్టీ ప్రధాన కార్యాలయాన్ని కూడా ముట్టడించేందుకు యత్నించినట్లు ఆ వర్గాలు పేర్కొన్నాయి. ఓలి ప్రభుత్వానికి నేపాలీ కాంగ్రెస్ మద్దతు కొనసాగుతోంది. హింసాత్మక ఘటనలతో ఖాట్మండులోని అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మంగళవారం

- తరువాయి 2లో..

## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి
# సీపీ రాధాకృష్ణన్ విజయం

- సీపీ రాధాకృష్ణన్‌కు పోలైన 452 ఓట్లు
- జస్టిస్ సుదర్శన్ రెడ్డికి పోలైన 300 ఓట్లు
- 15 ఓట్లు చెల్లనివిగా ప్రకటించిన రిటర్నింగ్ అధికారి



న్యూఢిల్లీ సెప్టెంబర్ 09 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ విజయం సాధించారు. మొత్తం 781 మంది సభ్యులకు గాను 767 మంది పార్లమెంటు సభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ శాతం 98.2గా నమోదైంది. సీపీ రాధాకృష్ణన్‌కు 452 మొదటి ప్రాధాన్యత ఓట్లు రాగా, ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు లభించాయి. 15 ఓట్లు చెల్లనివిగా రిటర్నింగ్ అధికారి పీసీ మోదీ వెల్లడించారు. పార్లమెంటు నూతన భవనంలోని ఎఫ్-101

- తరువాయి 2లో..



# హడలెత్తిస్తున్న గోల్డ్...
## ఆకాశాన్నంటిన బంగారం, వెండి ధరలు

లక్షా 10 వేలు దాటిన 10 గ్రాముల 24 క్యారెట్స్ గోల్డ్

22 క్యారెట్ల ఆర్నమెంట్ గోల్డ్ ధర రూ. 1,01,100

కిలో వెండి ధర రూ. 1,40,000కు చేరిక


2 లో




## నేడు 10న సూపర్ సిక్స్.. సూపర్ హిట్
# విజయోత్సవ సభ

అనంతపురం, సెప్టెంబర్ 09 (తెలుగురాష్ట్రం ప్రతినిధి

అనంతపురంలో ఈ నెల 10న సూపర్ సిక్స్-సూపర్ సక్సెస్ రాష్ట్రస్థాయి విజయోత్సవ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు టిడిపి వెల్లడించింది. నగరంలోని ఇంద్రప్రస్థనగర్‌లో ఈ సందర్భంగా మధ్యాహ్నం 3 గంటల నుంచి భారీ బహిరంగ సభ నిర్వహిస్తుంది. . ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ హాజరుకానున్నట్లు టీడీపీ తెలిపింది. ఉమ్మడిగా అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలతో రూ.లక్ష కోట్లకుపైగా నిధులు సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల రూపంలో ప్రజలకు చేరిందని పేర్కొంది. 15 నెలల కిందట అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా వేగంగా నిర్ణయాలు అమలు చేసిందని, ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగానే పాలనా పగ్గాలు చేపడుతూనే పెంచిన పెన్షన్లు అమలు చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి సంతకం చేశారని పేర్కొంది. ఈ క్రమంలో సూపర్ సిక్స్‌లో హామీలు ఒక్కొక్కటీ అమలు చేస్తూ ముందుగు సాగినట్లు వెల్లడించింది. సూపర్ సిక్స్-సూపర్ సక్సెస్ బహిరంగ సభలో రాష్ట్ర మంత్రులు, టిడిపి, జనసేన, బిజెపి ముఖ్యనాయకులు పాల్గొంటారని పేర్కొంది.



## కేరళలో మెదడు తినే అమీబా
# కలకలం..
### నెల రోజుల్లో ఐదుగురి మృతి
### ప్రస్తుతం 11 మందికి చికిత్స.. ఈ ఏడాది 42 కేసులు

కేరళలో అరుదైన మెదడు ఇన్ఫెక్షన్ తీవ్ర కలకలం రేపుతోంది.'అమీబిక్ మెనింగోఎన్సెఫలిటిస్' అనే ఈ వ్యాధి కారణంగా కేవలం నెల రోజుల వ్యవధిలోనే ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం ఆందోళన కలిగిస్తోంది. కలుషిత నీటిలో ఉండే అమీబా వల్ల ఈ వ్యాధి వ్యాపిస్తుండటంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. మలప్పురం జిల్లా వండూర్‌కు చెందిన శోభన (56) అనే మహిళ ఈ వ్యాధితో చికిత్స పొందుతూ కోజికోడ్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో తాజాగా మరణించారు. ఆమె పరిస్థితి విషమంగా

- తరువాయి 2లో..

## తొలి త్రైమాసికంలో..
# రెండంకెల వృద్ధి...
## తదుపరి కార్యాచరణపై సీఎం చంద్రబాబు ఫోకస్

తొలి త్రైమాసికంలో 10.50 శాతంగా రాష్ట్ర వృద్ధి రేటు

జాతీయ సగటు 8.8 శాతాన్ని అధిగమించిన ఏపీ ప్రగతి

రెండంకెల వృద్ధిపై సీఎం చంద్రబాబు సంతృప్తి

పరిశ్రమల రంగంలో అత్యధికంగా 11.91 శాతం పెరుగుదల

పూర్తి ఆర్థిక సంవత్సరానికి 17.1 శాతం వృద్ధి లక్ష్యం

రూ.3.57 లక్షల కోట్లకు చేరిన రాష్ట్ర స్థూల విలువ జోడింపు

అమరావతి సెప్టెంబర్ 09 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

సుస్థిర ఆర్థిక వ్యవస్థ సాధించేందుకు వృద్ధి లక్ష్యాలను ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవాలని, త్రైమాసిక ఫలితాలకు తగ్గట్టు తదుపరి కార్యాచరణ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో



జీఎస్డీపీపై రాష్ట్ర ప్రణాళిక శాఖ సమర్పించిన 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసిక వృద్ధి అంచనాలను సీఎం పరిశీలించారు.

- తరువాయి 2లో..

## మీకు లక్షల్లో మెజారిటీ ఎలా వస్తోంది?..
## కేంద్రమంత్రిని ఆసక్తిగా అడిగిన లోకేశ్!

- కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ
- మీ రికార్డు స్థాయి విజయాల రహస్యం ఏంటని పాటిల్‌ను అడిగిన లోకేశ్
- నిత్యం ప్రజలతో మమేకం కావడమేనని బదులిచ్చిన కేంద్రమంత్రి
- గుజరాత్‌లో పాటిల్ చేసిన అభివృద్ధి పనులపై ఆసక్తికర చర్చ



అమరావతి సెప్టెంబర్ 09 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. సీఆర్ పాటిల్ పోటీ చేసిన తొలి ఎన్నిక నుంచి గత నాలుగు విడతలుగా ఘనవిజయాలు సాధిస్తూ, అంతకంతకు మెజారిటీ పెంచుకుంటూ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేయడంపై మంత్రి లోకేశ్ అభినందించారు. ఇంతలా ప్రజల అభిమానాన్ని చూరగొనడం వెనుక విజయ రహస్యం ఏమిటని వాకబు చేశారు. ఈ సందర్భంగా పాటిల్ బదులిచ్చారు. అనునిత్యం

- తరువాయి 2లో..

## రెండేళ్ల క్రితం ఇదే రోజున
## మా నాన్నను అన్యాయంగా
# అరెస్ట్ చేశారు: నారా లోకేశ్

తండ్రి చంద్రబాబు అరెస్టును గుర్తుచేసుకున్న నారా లోకేశ్

చంద్రబాబు అరెస్టు జరిగి నేటికి రెండేళ్లు పూర్తి

ప్రజాస్వామ్యానికే అది ఒక చీకటి అధ్యాయం అని వ్యాఖ్య

ఆనాటి బాధ ఇప్పటికీ ఉందన్న లోకేశ్

న్యాయం, నిజం కోసం పోరాటం కొనసాగిస్తాం అని స్పష్టీకరణ

ప్రజలపై నాన్న నమ్మకమే మాకు స్ఫూర్తి అని వెల్లడి



అమరావతి సెప్టెంబర్ 09 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తన తండ్రి, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టు జరిగి నేటికి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఏపీ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ భావోద్వేగభరితమైన పోస్ట్ చేశారు. "రెండేళ్ల క్రితం.. ఇదే రోజున... మా నాన్న

- తరువాయి 2లో..




## అన్నదాతను మోసగించిన
# వైసీపీ ప్రభుత్వం

- వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య, ఆక్వా రంగాలు పూర్తిగా దెబ్బతిన్నాయి
- వైసీపీ పాలనలో రైతులు మోసపోయారు... కూటమి పాలనలో రైతులు నమ్మకంగా ముందుకు సాగుతున్నారు.
- రైతు సంతోషం కోసం, అన్నదాత ఆర్థిక అభివృద్ధికై కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్న మంత్రి అచ్చెన్నాయుడు

అనంతపురం, సెప్టెంబర్ 09 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

వైసీపీ పాలనలో రైతులను నరకం అనుభవించేలా చేశారని, యూరియా కోసం రైతులు రాత్రిళ్లు క్యూలలో నిలబడ్డారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. అనంతపురం జిల్లా పర్యటనలో మంత్రి అచ్చెన్నాయుడు సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభాప్రాంగణం వద్ద మంత్రి మీడియాతో

- తరువాయి 2లో..




## భారత నూతన ఉపరాష్ట్రపతి
## సీపీ రాధాకృష్ణన్‌కు అభినందనలు..
# నారా లోకేశ్

ప్రజాసేవ పట్ల ఆయన నిబద్ధత దేశానికి ఎంతో మేలు చేస్తుందని వ్యాఖ్య

ఆయన పదవీకాలం విజయవంతం కావాలని ఆకాంక్ష

న్యూఢిల్లీ సెప్టెంబర్ 09 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

భారత నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సీపీ రాధాకృష్ణన్‌కు ఏపీ మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాధాకృష్ణన్ ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేసిన లోకేశ్, ఆయన సేవలను కొనియాడారు. ప్రజాసేవలో సీపీ రాధాకృష్ణన్‌కు ఉన్న అపారమైన అనుభవం, ఆయన రాజనీతిజ్ఞత దేశానికి ఎంతగానో మేలు చేస్తాయని

- తరువాయి 2లో..

# సంపాదకీయం

## కృత్రిమ మేధతో 'న్యాయం' జరిగేనా!

ప్రపంచంలో ఎఐ విస్తరిస్తోంది. ప్రతి రంగంలోనూ వేగంగా వ్యాప్తిచెందుతోంది. దాన్ని అందిపుచ్చుకున్నవారు వేగంగా దూసుకెళ్తారు. లేకపోతే ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని సర్వేలు ఘోషిస్తున్నాయి. ఎఐ, రోబోలు ఏ రంగంలో వచ్చినా కూడా న్యాయ వ్యవస్థలో కూడా వస్తాయా?, చట్టాలు ఉన్నది ఉన్నట్టుగా తీర్పులు చెప్పగలవా? గత వారం రోజుల నుంచి ఒక వార్త ప్రచారంలో ఉంది. అదే ఇండియాలోని న్యాయ వ్యవస్థలో కూడా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ని ప్రవేశపెట్టాలని, పెదుతున్నారని. దీనికి సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటన కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం నుంచి రాలేదు. కానీ, చర్చ మాత్రం జరుగుతోంది. మొదట జిల్లా కోర్టుల్లో న్యాయవాదులకు ఎఐ మీద ట్రైనింగ్ ఇప్పించి ఆ తర్వాత వివిధ దశల్లో కింది కోర్టులు, హైకోర్టుల వరకు దీన్ని విస్తరిస్తారనే వాదన ఉంది.

చిన్న చిన్న కేసులను ఎఐ ద్వారా పరిష్కరించి, పరిశీలించవచ్చనే అభిప్రాయంలో ఉన్నట్టు కనిపిస్తోంది. భారతదేశ 75వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగంలో ఓ ముఖ్యమైన పాయింట్ ఉంది. 'మూడో దశ ఈ కోర్టు ప్రాజెక్టు కూడా అప్రూవ్ అయింది. మనం మరింత టెక్నాలజీ దిశగా వెళ్తున్నాం. దీంట్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆప్టికల్ క్యారెక్టర్ రికగ్నిషన్ లాంటిని వినియోగిస్తాం. పెండింగ్ కేసులు, కొన్నిసార్లు భవిష్యత్తులో తలెత్తబోయే కేసులను కూడా మనం అంచనా వేయగలం. ఈ టెక్నాలజీ పోలీస్, ఫోరెన్సిక్, జైళ్లు, కోర్టుల్లో ప్రవేశపెడుతున్నాం. దీనివల్ల వారి పని వేగం పెరుగుతుంది. మనం భవిష్యత్ తరాలకు సరిపడే విధంగా న్యాయ వ్యవస్థను తీర్చిదిద్దబోతున్నాం' అని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. కొన్ని కొన్ని నివేదికల ప్రకారం భారతదేశంలో సుమారు 5.38 కోట్ల పెండింగ్ కేసులు ఉన్నాయి. ఆ కేసులు పెండింగ్‌లో ఉన్నాయంటే దానికి కారణం జడ్జీలు మాత్రమే కాదు. లాయర్లు, కొన్నిసార్లు నిందితులు కూడా కారణమే. ఇప్పుడు ఎఐని న్యాయ వ్యవస్థలోకి ప్రవేశపెట్టడం ద్వారా రోబో జడ్జిలను తీసుకొస్తే కేసులన్నీ వెంటనే పరిష్కారం అయిపోతాయా? వాయిదాలమీద వాయిదాలు వేసుకుంటూపోయే వ్యవస్థలో త్వరితగతిన కేసులు పరిష్కారం అయ్యేనా? ముఖ్యంగా రాజకీయ నేతలు, మతపరమైన అంశాలు ముడిపడిన కేసుల విషయంలో ఎఐ, రోబో జడ్జిలు తీర్పులు ఇవ్వగలవా?.

సత్వర న్యాయం అనేది జరుగుతుందో లేదో కానీ.. కొన్ని మంచి అంశాలు మాత్రం కచ్చితంగా ఉన్నాయి. టెక్నాలజీ పెరిగిపోతున్న యుగంలో మనం కూడా దానితోపాటు ముందుకు వెరుగాల్సిందే తప్పదు. ఇలాంటి సమయంలో కోట్లాది కేసులు పెండింగ్‌లో ఉన్న న్యాయ వ్యవస్థలో కూడా ఎఐ వినియోగం వల్ల కొంత మేలు జరిగే అవకాశం లేకపోలేదు. సత్వర న్యాయం: పెద్ద కేసులు కాకపోయినా, రెగ్యులర్‌గా వచ్చే కేసులు, ఎప్పుడూ వచ్చే ఒకే రకమైన కేసులను ఫాస్ట్ ట్రాక్ చేయడంలో ఎఐ ఉపయోగపడుతుంది. పారదర్శకత: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేదానికి ఎమోషనల్ ఇంటెలిజెన్స్ అనేది ఉండదు. కేవలం ట్రైన్ చేయబడిన అంశాల మీద ఆధారపడి పనిచేస్తుంది. దీని వల్ల మన, తన అనే భేదం ఉండదు. ఒకే రకమైన కేసుల్లో ఒకే రకమైన తీర్పులను ఇవ్వడానికి సూచనలిస్తుంది. అది పేదలైనా? పెద్దలైనా?. తద్వారా తీర్పుల్లో పారదర్శకత వస్తుంది. జడ్జిలపై పనిభారం తగ్గుతుంది, జడ్జిలు రెగ్యులర్‌గా చేసే పనులు (కొన్ని వేలపేజీల చార్జిషీట్లు చదవడం, సాక్షుల వాంగ్మూలాలు పదే పదే చూడాల్సి రావడం) కొంత సులువు అయిపోతాయి. చాలా వరకు పని ఎఐ చేసేయడం వల్ల జడ్జిలు త్వరితగతిన తీర్పులు ఇవ్వగలరు.

కోర్టు అంటే కంప్యూటర్ కాదు. రెండు రెళ్లు నాలుగు అని చెప్పడానికి న్యాయమూర్తులు మానవత్వం చూపిస్తుంటారు. ఆ కేసు సందర్భాన్ని బట్టి మానవతా కోణంలో చూడాల్సి ఉంటుంది. అలాగే, నైతిక విలువలు కూడా ముఖ్యం. ఎఐ ద్వారా తీర్పులు ఇస్తే ఇలాంటివేవీ మనకు కనిపించవు. ఎఐ దేవుడు కాదు. ఎఐ అనేది కూడా మనిషి చేసిన ఒక టెక్నాలజీ. ఆ ఎఐని ఎలా ట్రైన్ చేశామనేది కూడా ముఖ్యం. ఒక వర్గానికి అనుకూలంగా ఉండేలా ఎఐని ట్రెయిన్ చేస్తే అది ఆ వర్గానికి అనుకూలంగానే అభిప్రాయాలు చెప్పే ప్రమాదం ఉంటుంది. కోర్టు తీర్పుల్లో ఇలాంటివి చూసుకోకపోతే పెను ప్రమాదానికి దారి తీస్తుంది. కోర్టు తీర్పుల్లో ముఖ్యమైనది రీజనింగ్. ఏ కారణాల వల్ల, ఏయే అంశాలను బేరీజు వేసుకుని.. తాము ఈ తీర్పు చెబుతున్నామనేది న్యాయమూర్తులు ఆ తీర్పు కాపీలో చెబుతారు. దాని వల్ల న్యాయవాదులు, కక్షిదారులకు క్లియర్‌గా అర్థం అవుతుంది. వారు హైకోర్టుకు వెళ్లాలనుకుంటే దీన్ని వారు సవాల్ చేయడానికి సులువు అవుతుంది. ఏ కొత్త టెక్నాలజీలో అయినా సమస్యలు, సవాళ్లు ఉంటాయి.

మరీ ముఖ్యంగా న్యాయ వ్యవస్థ లాంటి చోట ఎఐని నమ్ముకుంటే న్యాయం జరగాల్సిన చోట అన్యాయం జరుగుతుందేమో అనే భయం కూడా ఉంటుంది. మనం ఇక్కడో ఉదాహరణ చెప్పుకోవాలి. కొన్ని దశాబ్దాల క్రితం కంప్యూటర్లు వచ్చిన కొత్తలో వర్క్ లోడ్‌ను మేనేజ్ చేయడానికి కంప్యూటర్లు తీసుకోవాలని కొన్ని బ్యాంకులు భావించాయి. అయితే, దీన్ని అప్పటి ఉద్యోగులు అత్యంత తీవ్రంగా వ్యతిరేకించారు. కంప్యూటర్లు తప్పులు చేస్తాయని.. వాటి వల్ల సమస్యలు వస్తాయని, తమకు ఉద్యోగ భద్రత ఉండదని చాలా ఆందోళనలు కూడా చేశారు. కానీ ఇప్పుడు 2025లో కంప్యూటర్ లేని బ్యాంక్ లేదు. అలాగే, తొలి నాళ్లలో కొన్ని సవాళ్లను జడ్జీలు ఎదుర్కోవాల్సి రావొచ్చు. కానీ భవిష్యత్తులో అది సమస్యలను తక్కువ చేసుకుంటూ వెళ్తుంది. ఏదేమైనా ఇప్పటికిప్పుడు కోర్టుల్లో ఎఐ అనేది అంత సులువైన వ్యవహారం కాదు. కానీ, 5 కోట్లకు పైగా ఉన్న పెండింగ్ కేసులు 10 కోట్లకు పెరగకుండా ఉండాలంటే కచ్చితంగా ఒక చరిత్రాత్మక, సంచలనాత్మక నిర్ణయం తీసుకోవాలి.

## అమరావతిలో మెగాకు రూ.713 కోట్ల ప్రాజెక్టు

ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల రెండో తేదీన జరిగిన ఎపిసిఆర్‌డిఎ అథారిటీ 52వ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు అందులో పేర్కొన్నారు.

**కృష్ణా నదిలో డీసిల్టింగ్‌పై మరో జిఓ**

అమరావతి పనుల కోసం రాజధాని పరిధిలో కృష్ణానది ఇసుకను వాడుకునేందుకు వీలుగా మరో జిఓను జారీ చేశారు. గతంలో ఇసుక డిసిల్టింగ్ అని ప్రస్తావించిన అధికారులు అనంతరం ఇసుక అనే పదాన్ని తొలగించారు. ఇప్పుడు ప్రకాశం బ్యారేజీ ఎగువమునక భాగంలో వేర్వేరు రీచ్‌లలో డీసిల్టింగ్ అని మరో జిఓ విడుదల చేశారు. గతంలో విడుదల చేసిన జిఓలో వేర్వేరు రీచ్‌లు అనే ప్రస్తావన లేకపోవడంతో రెండోతేదీన జరిగిన అథారిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు జిఓ ఇచ్చినట్లు ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్‌కుమార్ తెలిపారు.

## నేపాల్ ప్రధాని కె.పి.శర్మ ఓలి రాజీనామా

పాక్షికంగా మూసివేసినట్లు విమానయాన సంస్థ తెలిపింది. రాజధాని ఖాట్మండు సహా పలు ప్రధాన నగరాల్లో గత రెండు రోజులుగా నిరసనలు, ఆందోళనలు, హింస చెలరేగిన సంగతి తెలిసిందే. రాజీనామా అనంతరం నేపాల్ ప్రధాని మీడియాతో మాట్లాడారు. సమస్యకు పరిష్కారం కోసం, రాజకీయంగా పరిష్కరించేందుకు సహాయం చేయడానికి రాజీనామా చేశానని అన్నారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ విజయం

వసుధలో ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. సాయంత్రం 6 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. ఉపరాష్ట్రపతి ఎన్నికలకు బీఆర్ఎస్, బీజేడీ, శిరోమణి అకాలీదళ్ సభ్యులు దూరంగా ఉన్నారు. మొత్తమ్మీద 152 ఓట్ల మెజారిటీతో సీపీ రాధాకృష్ణన్ విజయం అందుకున్నారు.

## కేరళలో మెదడు తినే అమీబా కలకలం..

ఉండటంతో వైద్యులు ఎంత ప్రయత్నించినా ప్రాణాలు కాపాడలేకపోయారు. సరిగ్గా రెండు రోజుల క్రితమే సుల్తాన్ బతేరికి చెందిన రతీష్ (45) అనే వ్యక్తి కూడా ఇదే ఆసుపత్రిలో ఇదే వ్యాధితో మృతి చెందారు. అతనికి గుండె సంబంధిత సమస్యలు కూడా ఉన్నాయని అధికారులు తెలిపారు. ఆగస్టులో ముగ్గురు ఈ వ్యాధికి బలవగా, తాజా మరణాలతో కలిపి కేవలం నెల రోజుల్లో మృతుల సంఖ్య ఐదుకు చేరింది. ప్రస్తుతం కోజికోడ్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో మరో 11 మంది ఈ ఇన్ఫెక్షన్ లక్షణాలతో చికిత్స పొందుతున్నట్టు వైద్యారోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. ఈ ఏడాదిలో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 42 కేసులు నమోదైనట్టు వారు ధ్రువీకరించారు. కలుషితమైన నీటిలో స్నానం చేయడం లేదా ఈత కొట్టడం వల్ల ఈ అరుదైన ఇన్ఫెక్షన్ సోకుతుందని ఆరోగ్య శాఖ అధికారులు వివరిస్తున్నారు. పరిస్థితి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, వ్యాధి చికిత్సకు సంబంధించి వైద్యులకు ప్రత్యేక మార్గదర్శకాలను జారీ చేశారు. ప్రజలు కలుషిత నీటి వనరులకు దూరంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## తొలి త్రైమాసికంలో రెండంకెల వృద్ధి...

రెండంకెల వృద్ధిపై సంతృప్తి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, ఈ ఆర్థిక సంవత్సరంలో లక్ష్యంగా పెట్టుకున్న 17.1 శాతం వృద్ధి సాధనకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఎంత లక్ష్యం నిర్దేశించుకున్నాం, ఏమేరకు ఫలితాలు సాధించాం అనేది విశ్లేషించుకోవాలన్నారు.

**అన్ని రంగాల వృద్ధికి ప్రత్యేక అధ్యయనం**

సుదీర్ఘ సముద్రతీరం, పుష్కలంగా జలవనరులు, మెరుగైన మౌలిక వసతులు ఇలా ఎన్నో అంశాలు రాష్ట్రాభివృద్ధికి తోడ్పడతాయని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. కొన్ని రంగాలు ఎందుకు పురోగతి సాధించడం లేదనే దానిపై కారణాలు తెలుసుకునేందుకు నిపుణులతో ప్రత్యేకంగా అధ్యయనం జరపాలన్నారు. పర్యాటక రంగంలో ప్రస్తుతం సాధించిన 17.08 శాతం పురోగతి సరిపోదని... ఈ రంగంలో 25 శాతం వృద్ధికి అవకాశం ఉందన్నారు. వృద్ధిలోనూ అంతర్జాతీయ లక్ష్యాలను అందుకోవాలన్నారు. రైల్వేస్, ట్రాన్స్‌పోర్ట్, హోటళ్లు, కమ్యూనికేషన్స్, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, రియల్ ఎస్టేట్ వంటి రంగాలపై దృష్టి పెట్టాలని చెప్పారు. శాఖలు, రంగాలు, నియోజకవర్గాల వారీగా జీఎస్డీపీ వివరాలను మరింత లోతుగా నమోదు చేయాలని అన్నారు.

**పరిశ్రమల రంగంలో అత్యధిక వృద్ధి**

జాతీయ సగటును మించి 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో జీఎస్డీపీలో వృద్ధి నమోదైందని రాష్ట్ర ప్రణాళికా విభాగం అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీని విలువ రూ.3,57,894 కోట్లుగా వెల్లడించారు. గత ఏడాది ఇదే కాలంలో రాష్ట్రంలో 9.58 శాతం వృద్ధి నమోదు కాగా, ఈ ఏడాది 10.50 శాతం సాధ్యమైందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో దేశ జీడీపీ వృద్ధి రేటు 8.8 శాతం ఉంటే, దాని కంటే అధికంగా గణనీయమైన ప్రగతిని కనబరచడం రాష్ట్రం ఆర్థికంగా బలోపేతమైందనే విషయాన్ని రుజువు చేస్తోందన్నారు. ఏపీ జీఎస్డీపీ వృద్ధిని రంగాలవారీగా పరిశీలిస్తే పరిశ్రమల శాఖలో 11.91 శాతం, సేవల రంగంలో 10.70 శాతం, వ్యవసాయ రంగంలో 9.60 శాతం, జీవీఏ 10.76 శాతం వృద్ధి కనిపిస్తోందని తెలిపారు.

**అధికారులు తెలిపిన వివరాలు...**

వ్యవసాయం, అనుబంధ రంగాలు: తొలి త్రైమాసికంలో ప్రస్తుత ధరల్లో పశుపోషణ ఉత్పత్తి విలువ రూ.46,751 కోట్లు (6.65% వృద్ధి), చేపల పెంపకం-ఆక్వాకల్చర్ రూ.32,110 కోట్లు (14.52% వృద్ధి), మాంసం ఉత్పత్తి 3.15 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 3.41 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగింది (8% వృద్ధి), గుడ్ల ఉత్పత్తి 62,157 లక్షల నుంచి 67,450 లక్షలకు పెరిగింది. పరిశ్రమల రంగం: మైనింగ్-క్వారీయింగ్‌లో రూ.10,686 కోట్లు (43.54% వృద్ధి), తయారీ రంగం రూ.40,515 కోట్లు (9.93% వృద్ధి), నిర్మాణ రంగం రూ.31,550 కోట్లు (9.57% వృద్ధి), రోడ్ మెటల్, బ్లాక్ గ్రానైట్, కలర్ గ్రానైట్ ఉత్పత్తి పెరిగింది. సేవా రంగం: హోటళ్లు, రవాణా - పర్యాటక రంగం రూ.25,702 కోట్లు (17.92% వృద్ధి), రియల్ ఎస్టేట్ - ప్రొఫెషనల్ సర్వీసులు రూ.34,324 కోట్లు (11.70% వృద్ధి), పర్యాటకులు 6.89 కోట్ల నుంచి 8.07 కోట్లకు పెరిగారు (17.08% వృద్ధి), విమాన ప్రయాణికులు 13.09 లక్షల నుంచి 15.85 లక్షలకు పెరిగారు (21.1% వృద్ధి).

## మీకు లక్షల్లో మెజారిటీ ఎలా వస్తోంది?.. కేంద్రమంత్రిని ఆసక్తిగా అడిగిన లోకేశ్!

ప్రజలతో మమేకం అవుతూ.. వారితోనే ఉండటమే తన విజయ రహస్యమని చెప్పారు. "పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాల అమలుతోపాటు నవసారీని దేశంలోనే మొదటి స్మోక్‌లెస్ జిల్లాగా తీర్చిదిద్దాం. సూరత్ నగర అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాం. వస్త్ర%-%వజ్ర పరిశ్రమలకు విధానాలు, మౌలిక వసతులు, సూరత్ విమానాశ్రయాన్ని అంతర్జాతీయ సౌకర్యాలతో అభివృద్ధి చేశాం. నవసారీ పరిధిలోని చిఖ్లీ గ్రామ పంచాయతీని సన్సద్ ఆదర్శ్ గ్రామ యోజన కింద అభివృద్ధి చేయగా, అది దేశంలోనే ఆదర్శంగా నిలిచింది. రెండో దశ కొవిడ్ సమయంలో, రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ కార్యకర్తల ద్వారా కోవిడ్ కేర్ సెంటర్లను ప్రారంభించి సేవలందించాం" అని పాటిల్ వివరించారు. గుజరాత్ లోని నవసారి లోక్ సభ నియోజకవర్గం ఎంపీగా 2009 నుంచి వరుసగా నాలుగు సార్లు సీఆర్ పాటిల్ ఎన్నికయ్యారు. 2009 లోక్ సభ ఎన్నికల్లో నవసారి నుంచి పోటీ చేసిన సీఆర్ పాటిల్ 1,32,643 ఓట్లతో నెగ్గారు. 2014లో 5,58,116 ఓట్ల మెజారిటీతో దేశంలో 3వ స్థానం, 2019లో 6,88,668 ఓట్ల మెజారిటీతో దేశంలో అగ్రస్థానం, 2024 ఎన్నికల్లో 7,73,551 ఓట్ల భారీ మెజారిటీతో దేశంలో నాలుగో స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఇక, ఈ భేటీలో భాగంగా, ఆంధ్రప్రదేశ్‌లో గత 15 నెలలుగా కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి కూడా లోకేశ్ కేంద్రమంత్రికి వివరించారు.

## రెండేళ్ల క్రితం ఇదే రోజున మా నాన్నను అన్యాయంగా అరెస్ట్ చేశారు: నారా లోకేశ్

చంద్రబాబు గారిని అన్యాయంగా అరెస్ట్ చేశారు అంటూ ఏపీ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సోషల్ మీడియాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. ఈ ఘటన మా కుటుంబంలోనే కాదు, ప్రజాస్వామ్యంలోనే ఒక చీకటి అధ్యాయంగా నిలిచిపోయింది. ఆ బాధ ఇప్పటికీ మిగిలే ఉంది... అయినప్పటికీ మా సంకల్పం మరింత బలపడింది. ఆయన ధైర్యం, హుందాతనం, ఆంధ్రప్రదేశ్ ప్రజలపై అచంచలమైన నమ్మకం... న్యాయం, సత్యం కోసం మా పోరాటానికి స్ఫూర్తినిస్తోంది" అంటూ లోకేశ్ సోషల్ మీడియాలో స్పందించారు.

## అన్నదాతను మోసగించిన వైసీపీ ప్రభుత్వం

మాట్లాడారు. జగన్ ఉచిత పంటల భీమా పేరుతో రైతులను మోసం చేశాడని, ఉద్యాన పంటలకు మద్దతు ధరలు ప్రకటించినా ఒక్క కేజీ కూడా కొనలేని చేతకాని వాడు జగన్ అని మండిపడ్డారు. వ్యవసాయ , పశు సంవర్ధక , మత్స్యరంగాలను సర్వనాశనం చేసి, నేడు కూటమి ప్రభుత్వంపై అబద్ధపు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతుకు అండగా నిలుస్తూ క్షణక్షణం పని చేస్తోందని, రైతులు ఇబ్బందిపడకుండా ముందుగానే యూరియా, విత్తనాలు, భీమా, మద్దతు ధరలతో సహాయాన్ని అందిస్తోందని అని తెలిపారు. రైతు సంతోషంగా ఉంటేనే గ్రామం, రాష్ట్రం బాగుంటాయని, రైతును మోసం చేసిన వైసీపీ పాలనకు రైతులు గుణపాఠం చెప్పారని, రైతు సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

**సరళీకృతంగా యూరియా సరఫరా**

వైసీపీ ప్రభుత్వ కాలంలో యూరియా కొరతతో రైతులు నానా ఇబ్బందులు పడ్డారని మంత్రి తెలిపారు. ఈ ఏడాది 81వేల హెక్టార్లలో అధికంగా పంటలు వేయడం మరియు వ్యవసాయంలో యూరియా వాడకాన్ని తగ్గించమని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం వలన రైతులు భయపడి, భవిష్యత్ అవసరాల కొరకు యూరియాని అధికంగా కొనుగోలు చేయటం వలన యూరియా డిమాండ్ అనూహ్యంగా పెరిగిందన్నారు. మధ్యలో ఒక నెల డ్రై స్పెల్ వచ్చి తరువాత ఒకేసారి వర్షాలు విస్తారంగా పడటం వలన ఎరువుల అవసరం పెరిగి యూరియా సరఫరా పై ఒత్తిడి పెరిగిందని, వాస్తవానికి ఖరీఫ్ సీజన్ కి 6.22 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటికే 6.75 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసామని తెలిపారు. నేటివరకు 5.97 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరగగా, ఇంకా 78 వేల మెట్రిక్ టన్నుల యూరియా షాపుల్లోనూ మరియు ఆర్.ఎస్.కే. ల ద్వారా అమ్మకానికి సిద్దంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితో కేంద్ర ప్రభుత్వం అదనంగా 49,367 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి కేటాయించారని, దీంతో పూర్తి స్థాయిలో రైతులకు యూరియా అందుబాటులో ఉండి, యూరియా కొరత పూర్తిగా తీరిపోతుందన్నారు. రాబోయే రబీ కాలానికి అవసరమైన 9.3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కూడా ముందస్తుగానే కేంద్రం ఇప్పటికే కేటాయించిందని తెలిపారు. 50% ప్రయివేటు డీలర్లు, 50% ప్రభుత్వ సంస్థల ద్వారా యూరియా గతంలో అమ్మగా, ప్రభుత్వానికి రవాణా ఖర్చులు పెరిగినప్పటికీ, 70% ప్రభుత్వం ద్వారా మరియు 30% ప్రయివేటు డీలర్ల ద్వారా యూరియా అమ్మకాలు ప్రారంబించామని అన్నారు. RSK సేవలు మరింత మెరుగుపరిచామని, %జూ% ప్రభుత్వ హయాంలో ఒక సంవత్సరానికి సరాసరి %=ాఖ%ల ద్వారా 255 కోట్ల విలువ చేసే యూరియా అమ్మకాలు జరగగా, కూటమి ప్రభుత్వ హయాంలో 2024-25 సంవత్సరంలో RSKల ద్వారా 292కోట్ల విలువ చేసే యూరియాను సరఫరా చేసామని తెలియజేశారు.

**విత్తనాలు & భీమా అందచేస్తూ ప్రోత్సాహకాలు**

వైసీపీ కాలంలో విత్తనాలు ఆలస్యంగా, తక్కువ నాణ్యతతో చేరాయని మంత్రి అన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో 130 కోట్లు ఖర్చు చేసి 7.37 లక్షల మంది రైతులకు రాయితీతో 4.08 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అందించామని తెలిపారు. కంటింజెంట్ విత్తనాలను 80% రాయితీతో ఇచ్చామని అన్నారు. పంటల భీమా విషయంలో వైసీపీ హయాంలో రైతులు మోసపోయారని, ఉచిత భీమా అంటూ మోసగించి, ప్రీమియం చెల్లింపులు చేయకుండా వదిలేశారని మండిపడ్డారు. 2019 తరువాత పంటల భీమా పూర్తిగా విఫలం అయిందని, 2018-19 తరువాత ఏ రబీ సీజన్లో కూడా ఎలాంటి భీమా పరిహారం చెల్లించలేదని తెలిపారు. ఉచిత పంటల భీమా అని చెప్పి 2020-21లో ఖరీఫ్ కి మాత్రమే అమలు చేసి చేతులు దులుపుకున్నారని, తరువాత %ూవీఖీదీ%తో కలిసి ఉచిత పంటల భీమా అమలు చేస్తాం అని ప్రకటించి, రైతుల వాటా, రాష్ట్రం వాటా రెండిటినీ రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది అని హామీ ఇచ్చి, 2022 ఖరీఫ్ తరువాత ప్రీమియం సబ్సిడీ చెల్లింపు చేయకుండా ఇచ్చిన హామీని గాలికి వదిలేసి, రైతులను నట్టేట ముంచారని, దీని కారణంగా 2022-23 రబీ నుండి రైతులకు భీమా పరిహారం సరైన సమయానికి చెల్లించక రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. కూటమి కూటమి ప్రభుత్వం రైతుకు అండగా నిలిచి, సమయానికి పరిహారం అందేలా చర్యలు తీసుకుంటోందని స్పష్టంచేశారు.

**లిఉద్యాన పంటలు & వాణిజ్య పంటల అభివృద్ధే లక్ష్యంగా అడుగులు**

గత ప్రభుత్వం 9 ఉద్యాన పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించిందాని, ఏ ఒక్క పంటలో ఒక్క కేజీ అయినా కొనుగోలు చేయలేదని మంత్రి అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం సాంప్రదాయ పంటలతో పాటుగా వాణిజ్య పంటల ధరలు కూడా పడిపోయినప్పుడు, రైతులకు అండదండగా నిలిచి వారిని ఆదుకుందని అన్నారు. HD బర్లీ పొగాకు ధర పడిపోతే 271 కోట్లు వెచ్చించి 20,000 మిలియన్ కిలోలు కొనుగోలు చేసేందుకు నిర్ణయించి, ఇప్పటికే 16,000 మిలియన్ కిలోలు కొనుగోలు చేసామని తెలిపారు. ఇంకా మిగిలిన 4000 మిలియన్ కిలోలను కూడా కొంటామని, ఇంకో 60వేల మిలియన్ కిలోలను ప్రైవేట్ వర్తకుల ద్వారా కొనుగోలు చేయించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి 3 సందర్భాలలో టొమాటో ధర పడిపోతే, 4599 మెట్రిక్ టన్నుల టొమాటో పంటను కొనుగోలు చేసి 11.25 కోట్లు రైతులకు చెల్లించామని అన్నారు. 2016లో ఉల్లి ధరలు పడిపోతే 7723 మంది రైతులనుండి 2.77 లక్షల క్వింటాళ్ళు కొనుగోలు చేసి 7కోట్ల రూపాయలు రైతులకు చెల్లించామని అన్నారు. 2018లో మరొక సారి 9740 మంది రైతుల నుండి 3.48 లక్షల క్వింటాళ్ళ ఉల్లి కొనుగోలు చేసి 6.45 లక్షలు చెల్లించామని, 2020 సంవత్సరంలో వైసీపీ ప్రభుత్వంలో ఉల్లి ధరలు పడిపోతే, నామ మాత్రంగా క్వింటాకి రూ.770/-లు మద్దతు ధర ప్రకటించి, ఏ ఒక్కరి దగ్గరా ఉల్లి కొనుగోలు చేయకుండా, రైతులను మోసం చేసారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం క్వింటాలుకి రూ.1200/-లు మద్దతు ధర ప్రకటించి, ఇచ్చిన మాటకు కట్టుబడి, అదే ధరకు ఉల్లి కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. కోకో ధరలు పడిపోతే 3776 మంది రైతుల నుండి కేజీకి రూ.50/- అదనంగా ఇచ్చి కొనుగోలు చేసాము. ఇందుకు గాను 11.8 కోట్లు చెల్లించాము. తోతాపురి మామిడి ధర పడిపోతే, 51వేల మంది రైతుల నుండి 4.3 లక్షల టన్నుల మామిడి కొనుగోలు చేసి కేజీకి రూ.4/-లు చొప్పున 171 కోట్లు చెల్లించాము. గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మిర్చికి క్వింటాకి రూ.11,781/-లు మార్కెట్ జోక్యపు ధరను కల్పించాము. ప్రభుత్వం నుండి హామీ లభించటంతో మార్కెట్లో మిర్చి ధర స్థిరీకరించబడి రూ.11,781/-లు కంటే అధికంగా ట్రేడ్ అయింది. దీంతో %వీ×ూ% పథకం అమలు చేయాల్సిన అవసరం రాలేదు. 2017లో మిర్చి ధరలు పడిపోతే ప్రభుత్వం 55 వేల మంది రైతులకు క్వింటాకి రూ.1500/- చొప్పున 130 కోట్లు చెల్లించాము. అదే మీ ప్రభుత్వం హయాంలో 2020 సంవత్సరంలో మార్కెట్ ధర 12000/-లు ఉంటే మద్దతు ధర రూ.7000/-లు ప్రకటించి కొనడానికి ఒక్క పైసా కూడా కేటాయించలేదు. ధరలు పడిపోయినప్పుడు రైతులను ఆదుకోవడానికి ధరలు స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి, 2025-26 బడ్జెట్ లో 300 కోట్లు కేటాయించాము. అదనంగా అవసరం అయితే పెంచడానికి కూడా సిద్దంగా ఉన్నాం.

సూపర్ సిక్స్ లో భాగంగా అన్నదాత - సుఖీభవ పథకం అమలు కోసం బడ్జెట్ లో 6300 కోట్లు కేటాయించాము. ప్రతి రైతుకీ రూ.20,000/- ప్రకటించడమే కాకుండా, మొదటి విడతగా రూ.7000/- చొప్పున రూ.3,174/- కోట్లు చెల్లించాము. (2,343 కోట్లు రాష్ట్ర వాటా ం 831 కోట్లు కేంద్రం వాటా). దీనివల్ల 46.86 లక్షల మంది రైతులు లబ్ది పొందారు.

**ఉద్యానవన పంట హబ్ గా రాయలసీమ**

రాయలసీమ ప్రాంతాన్ని ఉద్యానవన పంటల హబ్ గా మార్చాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పాన్ని, గత ప్రభుత్వ పాలకులు సర్వనాసనం చేసారు. డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యాన్ని రాయలసీమలో ప్రతి ఎకరానికి 100% ఇవ్వాలనే సంకల్పంతో 2014-19లో ప్రణాళికాబద్దంగా పనిచేసాము. అందులో భాగంగా డ్రిప్ పరికరానికి మా ప్రభుత్వం 90 శాతం రాయితీని కల్పించగా, మీ ప్రభుత్వం దానిని 70% కి తగ్గించింది. SC & STలకి కూటమి ప్రభుత్వం ఇచ్చిన 100% రాయితీని, 90%కి తగ్గించింది. అదేవిధంగా, మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు చెల్లించాల్సిన 1166 కోట్ల బకాయిలను చెల్లించకపోవటంతో, రాష్ట్రంలో డ్రిప్ ఇరిగేషన్ పూర్తిగా సర్వనాసనం అయింది. దీంతో కేంద్రం ఇచ్చే నిధులను ఉపయోగించుకోవడానికి కూడా కంపెనీలు ముందుకు రాలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక, గత ప్రభుత్వం చెల్లించకుండా ఉంచేసిన బకాయిలను చెల్లించటంతో పాటు, రాయలసీమ జిల్లాకు రాయితీని 70% నుండి 90%కి పెంచాము. అదేవిధంగా, SC & ST Âంతులకి 90% నుండి 100% రాయితీని పెంచాము. దీంతో, మైక్రో ఇరిగేషన్ అమలులో దేశంలోనే మన రాష్ట్రం ప్రధమ స్థానం పొందింది. అదేవిధంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు దూర దృష్టితో, ఆయిల్ పామ్ సాగులో కూడా మన రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానం లో ఉండగా, గత YCP ప్రభుత్వంలో ఆయిల్ పామ్ సాగుకి కేంద్రం ఇచ్చే నిధులు కూడా వారు వినియోగించుకోలేదు. దీనివలన రైతులు రూ.194/-ల మొక్కను బ్లాక్ మార్కెట్ లో రూ.400/- నుండి రూ.500/- వరకు కొనాల్సిన పరిస్థితి వచ్చించి. కాని మా ప్రభుత్వం అదే ఆయిల్ పామ్ మొక్కని రాయితీ పై ఉచితంగా రైతులకు అందిస్తున్నాము.

**వైసీపీ ప్రభుత్వం పశు భీమా, ఆరోగ్య శిబిరాలను పూర్తిగా నిలిపివేసింది**

పశు భీమా పథకాన్ని, పశు ఆరోగ్య శిభిరాలను గత YCP ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసి మూగ జీవాల ఉసురు తీసారు. కూటమి ప్రభుత్వం 13957 పశు ఆరోగ్య శిభిరాలను నిర్వహించి,సకాలంలో మూగ జీవాలకు ఉచిత వైద్యం మరియు మందులు సరఫరా చేసాము. పశు భీమా ప్రీమియం గతంలో రైతు 50% చెల్లిస్తే, 50% ప్రభుత్వం భరించేది. కూటమి ప్రభుత్వం వచ్చాక, పశు రైతులను ఆదుకోవడానికి 85% ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుంది. పశు భీమా పరిహారం 37,500/- నుండి 50,000/-లకు పెంచాము. 100% సబ్సిడీతో గడ్డి విత్తనాలను 50% సబ్సిడీతో పసుగ్రాసాన్ని అందిస్తున్నాము. 25,000 గోకులాలను నిర్మించాము. కృత్రిమ గర్భధారణ స్ట్రా ధరను రూ.500/-ల నుండి రూ.150/-కి తగ్గించాము.

**మత్స్యకారులకు అండగా కూటమి ప్రభుత్వం**

వైసీపీ ప్రభుత్వం మత్స్యకారులను దెబ్బతీశింది. కానీ కూటమి ప్రభుత్వం సముద్ర వేట నిషేధ కాల భృతిని కుటుంబానికి రూ.10,000/- నుండి రూ.20,000/-లకు పెంచాము. తద్వారా, అర్హులైన 1,21,433 మంది మత్సకారులకు 242.8కోట్లు చెల్లించాము. గతంలో అనేక కారణములు చెప్పి తొలగించిన 21,000 మంది మత్సకారులకు పథకాన్ని వర్తి%శీ%పచేసాము. గత ప్రభుత్వం బకాయి పడ్డ మత్స్యకారులకు ఇచ్చే డీజిల్ రాయితీని మా ప్రభుత్వం చెల్లించి, ప్రస్తుత బడ్జెట్ లో 50కోట్ల రూపాయలు కేటాయించాము. మరణించిన 63 మంది మత్స్య కారులకు 3.15కోట్లు నష్ట పరిహారం చెల్లించాము. సముద్ర తీర మత్స్య కారులు దూర ప్రాంతానికి వేటకు వెళ్ళకుండా తీరానికి దగ్గరలో చేపలు దొరికే విధంగా చేయడానికి 770 లక్షలు పెట్టి 22 కుత్రిమ అవాసాలు ఏర్పాటు చేసాము. ఇంకో 175 ఏర్పాటు చేస్తాము. మత్స్యకారుల ఆదాయం పెంచడానికి సముద్రపు నాచు పెంపకాన్ని రాయితీ ఇచ్చి ప్రోత్సహిస్తున్నాము. ఇందుకు 1250 మత్సకార మహిళా సంఘాలకు శిక్షణ ఇచ్చాము. %ూవీవీ్% క్రింద 404 యూనిట్ల పడవలు మరియు ఇంజన్లు సరఫరా చేసాము. 30 కోట్లతో తీరప్రాంత ఆవాసాల్లో మౌళిక వసతులు పెంపుచేస్తున్నాం. మంచినీటి మత్స్యకారుల హక్కులు కాపాడటానికి జీవో ఎమ్ ఎస్ నెం 27 ద్వారా జీవో ఎమ్ ఎస్ నెం 217 ను రద్దు చేశాం. ఆక్వా రైతులను ఆదుకోవడానికి యూనిట్ కి రూ.1.50/- సబ్సిడీ రేటుతో విద్యుత్ సరఫరా చేస్తున్నాం. ఇందుకు గత సంవత్సరం 803 కోట్లు ఖర్చు చేశాం. 88 కోట్లతో బాపట్లలో ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్క్ ఏర్పాటు చేస్తున్నాం. ఆక్వా చెరువుల రిజిస్ట్రేషన్ల ప్రక్రియను సరళతరం చేశామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

## భారత నూతన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు అభినందనలు..

నారా లోకేశ్ అభిప్రాయపడ్డారు. ప్రజాసేవ పట్ల ఆయనకున్న నిబద్ధత ఎంతో గొప్పదని ప్రశంసించారు. ఆయన తన పదవీకాలంలో వివేకం, గౌరవంతో ప్రజలకు విజయవంతంగా సేవ చేయాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు లోకేశ్ తన సందేశంలో పేర్కొన్నారు. రాధాకృష్ణన్ నాయకత్వంలో దేశం మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఏలేశ్వరం నుండి జడ్డంగి అన్నవరం రహదారిని పునః నిర్మూలించాలి

### -ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోత రామారావు



**రాజవొమ్మంగి, సెప్టెంబర్ 9 (తెలుగురాష్ట్రం విలేఖరి):**
అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ మండలాలైన రాజవొమ్మంగి, అడ్డతీగల వై.రామవరం మండలాలను కాకినాడ జిల్లా ఏలేశ్వరంకు కలిపే ప్రధానరహదారి 11 కిలోమీటర్ల రోడ్డు మార్గాన్ని తక్షణమే పునః నిర్మించాలని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోత రామారావు కాకినాడ జిల్లా కలెక్టర్ మన్మోహన్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం కాకినాడ ఆర్ అండ్ బి సూపరింటెండెంట్ ను కూడా కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ తో లోత రామారావు మాట్లాడుతూ ఏజెన్సీలో సుమారు 365 గ్రామాల ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన వైద్యం కోసం కాకినాడ రావాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దానికి కలెక్టర్ సానుకూలంగా స్పందించి న్యూ డెవలప్మెంట్ బ్యాంకు ద్వారా నిధులు రావాల్సి ఉందని నిధులు విడుదల కాగానే పనులు ప్రారంభిస్తామని తెలియజేసారు. అందుకు లోతా రామారావు స్పందిస్తూ ఎవరో వస్తారు ఏదో చేస్తారు అని ఎదురుచూసిన ప్రజల చూపులు వ్యర్థమని, నిధులు రావడానికి మరో ఐదేళ్లు పడుతుందని ఉద్యమం తోనే రోడ్డు సమస్య పరిష్కారం అవుతుందని మరో ఉద్యమానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ప్రజా సంఘాల నాయకులు పలివెల వీరబాబు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి నాయకుల సమక్షంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**వి ఆర్ పురం, సెప్టెంబర్ 9 (తెలుగురాష్ట్రం విలేఖరి):**
ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రంపచోడవరం నియోజకవర్గం శాసనసభ సభ్యురాలు మిరియాల శిరీష దేవి సూచనలతో మంగళవారం నాడు వి ఆర్ పురం మండలం రేఖపల్లి పంచాయితీ సచివాలయం పరిధిలోని అన్నవరం గ్రామస్తులకు "కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు" కూటమి నాయకుల సమక్షంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సరోజిని, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి బురక కన్నా రావు, జనసేన మండల అధ్యక్షుడు మూలకాల సాయికృష్ణ, బాగుల అంజన్ రావు, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు, బురక సారయ్య, పాయం రామారావు, వీఆర్వో సుబ్బారావు, సెక్రటరీ దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


## ఇంటింటికి రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ

### -స్మార్ట్ రేషన్ కార్డుల అందజేసిన టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వా శ్రీనివాస్



**ఎటపాక, సెప్టెంబర్ 9 (తెలుగురాష్ట్రం విలేఖరి):**
చౌకబియ్యం పక్కదారి పట్టకుండా నివారించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ ఏజెన్సీ ప్రాంతంలో ప్రారంభమైంది. ఈ మేరకు ఎటపాక మండల కేంద్రంలో మంగళవారం స్థానిక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వా శ్రీనివాస్ చేతుల మీదుగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందజేశారు. ఆంధ్రప్రదేశ్‌లో రేషన్ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులు ప్రవేశ పెట్టింది. ఈ సందర్భంగా నాయకులు మువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ రేషన్ బియ్యం దుర్వినియోగాన్ని అరికట్టే లక్ష్యంతో ప్రభుత్వం సాంకేతికతను వినియోగించి స్మార్ట్ కార్డులు రూపొందించినట్లు తెలిపారు. ప్రతి కార్డులో క్యూఆర్ కోడ్ ఉంటుందని, కార్డు ద్వారా రేషన్ తీసుకున్న వెంటనే రాష్ట్ర, జిల్లా స్థాయిలో అధికారులకు సమాచారం అందేలా వ్యవస్థను ప్రభుత్వం తయారు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఇంటింటికి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందన్నారు. ఇలా ఆధునిక సాంకేతికతను ఉపయోగించి రేషన్ పంపిణీలో పారదర్శకత, సమర్థత పెంచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నాయకులు మువ్వా శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎటపాక వీఆర్వో రామ్మూర్తి, దాడి ప్రవీణ్, దాడి రమేష్, దాడి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ నాయకులు తాడి నరసింహారావు పుట్టినరోజు వేడుకలు



**ముమ్మిడివరం, సెప్టెంబర్ 9 (తెలుగురాష్ట్రం విలేఖరి)**
ప్రముఖ టిడిపి నాయకుడు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు తాడి నరసింహారావు పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక టిటిఆర్ నగర్ లోని ఆయన స్వగృహంలో జరిగిన పుట్టినరోజు వేడుకల్లో ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు పాల్గొని భారీకేకును కట్ చేసి నరసింహారావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కోసం నిరంతరం కృషి చేసే నరసింహారావు త్వరలో ఉన్నతి పదవి చేపట్టాలని ఆకాంక్షించారు. ఆయన జన్మదినోత్సవం సందర్భంగా పలువురు కూటమి నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు పళ్ళు అందించారు. ఈ కార్యక్రమంలో గుత్తుల సాయి, చెల్లి అశోక్, గొల్ల కోటి దొరబాబు, పొద్దోకు నారాయణరావు, అర్థానీ శ్రీనివాసరావు, దొమ్మేటి రమణ కుమార్, కాకర్లపూడి రాజేష్ , పోలిశెట్టి నాయుడు, రంబాల రమేష్ , దాట్ల బాబు, తాడి జానకిరామ్ , కమిషనర్ పి రవివర్మ ములపర్తి బాలకృష్ణ, కట్ట సత్తిబాబు, గొల్లపల్లి గోపి, ఏళ్ల ఉదయ్, చిక్కాల అంజిబాబు, పాయసం చిన్ని, గోదాసి గణేష్, రెడ్డి సుబ్బారావు చింతపల్లి అజయ్ కుమార్, గోదాసి పుండరీష్, బద్రి రమ, విళ్ళ వీరస్వామి నాయుడు, పిల్లి నాగరాజు, పల్ల రాజబాబు, నిమ్మకాయల విస్సు, చింతలపూడి కొండబాబు, కాకి మాణిక్యం, రంకిరెడ్డి రాంబాబు, కుంచనపల్లి నారాయణరావు, కాశి లాజర్, నీతిపూడి వంశీ, మెండి కమల, వాసంశెట్టి అమ్మజి, కొండేటి వెంకటలక్ష్మి, పెదపూడి రుక్మిణి, కుడిపూడి మల్లేశ్వరి, గడ్డి రత్నశ్రీ, అయ్యల శ్రీను, దంగేటి శ్రీను, ప్రసాద్, కర్రా దుర్గాప్రసాద్, రెడ్డి బాలకృష్ణ, గుద్దటి విజయ్, చిక్కాల పనసయ్యలతో పాటు నాలుగు మండలాల కూటమి నాయకులు పాల్గొన్నారు.


# ప్రజలను మభ్యపెట్టే మాటలు మానుకోవాలి

### -మండల కూటమి నాయకులు



**వి ఆర్ పురం, సెప్టెంబర్ 9 (తెలుగురాష్ట్రం విలేఖరి):**
మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జడ్పిటిసి వాళ్ల రంగారెడ్డి అధ్యక్షతన ఎన్డీఏ ప్రభుత్వం కూటమి నాయకులు సమావేశం నిర్వహించడం జరిగింది. కూటమి నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ అనంత బాబు, మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి పర్యటన సందర్భంగా వరదల సమయంలో కూటమి ప్రభుత్వం సహాయక చర్యలు అందించడంలో విఫలం అయిందని పేర్కొన్నారు. అసలు గత ప్రభుత్వం హయాములో ఎంత దారుణంగా వరదలు వచ్చాయో వైసిపి ప్రభుత్వం, ఎంత గొప్ప సహాయక చర్యలు చేసిందో అందరికీ తెలుసని కూటమి నాయకులు ఎద్దేవా చేశారు. మా ప్రభుత్వం అమలుపరుస్తున్న సూపర్ సిక్స్ పథకం అమలు జరగటం లేదని అనంతబాబు, ధనలక్ష్మి విమర్శిస్తున్నారని మీ వైసీపీ కార్యకర్తల బ్యాంక్ అకౌంట్ జమ చేసిన డబ్బులు చూసుకొని మాట్లాడాలన్నారు. లంచం తీసుకోవడం రంగురాళ్లు అమ్ముకోవడం, మర్డర్ చేసి డోర్ డెలివరీ చేయడం మా కూటమి ప్రభుత్వానికి అలవాటు లేదన్నారు. ఇప్పటికే యూరియా విఆర్ పురం మండలంకు 32 టన్నులు వచ్చింది దానిని రైతులకు అందజేయడం జరిగింది. వచ్చే వారంలో మరో నలభై టన్నులు వస్తుంది. మాది పనిచేసే ప్రభుత్వం కానీ రోడ్ షోలు చేసుకుంటూ జనాన్ని మభ్య పెట్టే పార్టీ కాదని అన్నారు. పోలవరం నిర్వాసితుల రైతులకు గత ప్రభుత్వం ఐదు లక్షల ఇస్తామని చెప్పి మోసం చేసింది మీరు కాదా? అలాగే నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పది లక్షల ఇప్పిస్తామని చెప్పింది మీరు కదా అని ప్రశ్నించారు. ప్రజలు ఏది మరిచిపోరు వారికి అన్నీ తెలుసు అని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చి, మరల ఇదే ప్రభుత్వం కావాలని ప్రజల ద్వారా మన్ననలు పొందుతున్నామని మీరు ఎన్ని మభ్యపెట్టిన, చేసిన తప్పులకు శిక్ష అనుభవించి తీరుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముత్యాల రామారావు, జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, మాజీ ప్రెసిడెంట్ బొర్రా నరసింహారావు, సొసైటీ అధ్యక్షులు గొంది చంద్రయ్య, వైస్ ఎంపీపీ వడ్డాణపు భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ వెంకటేశ్వర రెడ్డి, క్లస్టర్ కన్వీనర్ ముత్యాల సిద్ధార్థ, దేవస్థాన కమిటీ చైర్మన్ బొర్రా ఆదినారాయణ, ముత్యాల చంద్రశేఖర్, కోట్ల బాలయ్య, పాయం రామారావు, బీరకా ప్రకాష్ రావు, రేవు శివ, బొర్రా సూరి, జనసేన అధ్యక్షులు మూలకల సాయి, కార్యదర్శి బాగుల అంజన్ రావు, బిజెపి అధ్యక్షులు ముత్యాల రాంబాబు, కడుపు రాజు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల ఆందోళన



**పోలవరం, సెప్టెంబర్ 9 (తెలుగురాష్ట్రం విలేకరి):**
రైతులు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం మండల కార్యదర్శి కారం భాస్కర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరి సాగు కీలక దశలోకి అడుగుపెడుతున్న తరుణంలో ఎరువులు అందకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన పేర్కొన్నారు. రైతులు యూరియా కోసం ఎరువులు డిపోల వద్ద గంటల తరబడి క్యూలో నిలబడవలసిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే రైతులకు ఇబ్బందులు లేకుండా ఉండేవని అలా చేపట్టిన కారణంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని. అన్ని ప్రాంతాల రైతులు ఆందోళన చెందుతున్నారని. ప్రభుత్వం యూరియా సరఫరా చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందని, ఓవైపు జిల్లా ప్రజా ప్రతినిధులు సమస్యలు జరిపిన కాలంలో రైతులకు యూరియా అందలేదన్నారు. యూరియా సకాలంలో సరఫరా చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని లేని పక్షాన రైతులమంతా కలిసి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని పోలవరం సిపిఎం మండల కార్యదర్శి కారం భాస్కర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## రైతులను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం-ఎమ్మెల్సీ అనంతబాబు



**వి.ఆర్. పురం, సెప్టెంబర్ 9 (తెలుగురాష్ట్రం విలేఖరి):**
రాష్ట్రం లో రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత బాబు అన్నారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు అధికారం లోకి రావటానికి కూటమి నాయకులు ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చారని, సూపర్ సిక్స్ హామీలు సూపర్ సక్సెస్ అని చెప్పుకుంటున్నారు. తీరా గ్రామాలలోకి వెళితే ప్రజలు చెబుతున్నారు. అధికారం లోకి వచ్చాక ప్రజల కష్ట నష్ట లు పట్టించుకోని ప్రభుత్వం అని ప్రజలు ఆవేదన చెందుతున్నారని వారన్నారు. రైతులకు యూరియా అందించలేని ప్రభుత్వమని, రైతులను మోసం చేసిన ప్రభుత్వమని, బాధితులను, రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని అనడంలో ఎటువంటి సందేహం లెదని మీడియా ముఖంగా వారు తెలియజేశారు. ఈ మీడియా సమావేశంలో మండలం పార్టీ అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు, ఆర్టిఐ విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ, మాజీ మండల అధ్యక్షులు పొడియం గోపాలరావు, రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య, జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలు,మండల ఉపాధ్యక్షులు బంధం రాజు, ఎస్సీ సెల్ నాయకులు మాచర్ల వెంగలరావు, చీమల కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## గూడెం మార్కెట్లో కర్నూలు ఉల్లి ధర పతనం

**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 9 (తెలుగురాష్ట్రం విలేకరి):**



కర్నూలు నుంచి తాడేపల్లిగూడెం బ్రహ్మానంద రెడ్డి మార్కెట్ కు వస్తున్న ఉల్లిపాయలు కుళ్ళిపోవడంతో కొనుగోలు చేయడానికి వర్తకులు ఎవరు ముందుకు రాని పరిస్థితి నెలకొంది. విషయం తెలుసుకున్న ఆర్డీఓ ఖతిబ్ కౌసర్ భానో మంగళవారం మార్కెట్ ను సందర్శించారు. ఉల్లిపాయల వర్తక సంఘం అధ్యక్షులు నంద్యాల కృష్ణమూర్తిని కలిసి రైతులను ఆదుకునే విధంగా గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. ఉల్లిపాయలను తాము వేలం పాట వేశామని, అవి నాశిరకంగా ఉండటంతో పాటు కుళ్ళిపోతుండటంతో వాటిని కొనుగోలు చేయడానికి ఎవరు ముందుకు రావటం లేదని కృష్ణమూర్తి వివరించారు.

## యువతకు బంగారు భవిష్యత్తు కూటమితో సాధ్యం-ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 9 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**
యువత బంగారు భవిష్యత్తు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంఎల్టి మెడికల్ కోర్సు పూర్తి చేసిన సుమారు 40 మంది విద్యార్థులకు ప్రభుత్వ మెడికల్ కళాశాల వద్ద మంగళవారం ఆయన సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కూటమి ప్రభుత్వం అందరి సంక్షేమం, అభివృద్ధి కోసం నిత్యం ఆలోచనలు చేస్తోందన్నారు. 2024 జూన్ 1వ తేదీ నుంచి 2025 మే 31వ తేదీ వరకూ అప్రంటీస్ చేసిన ఈ 40 మంది విద్యార్థులకు సర్టిఫికెట్ల విషయంలో సమస్య తలెత్తడంతో ఆ విషయం తన దృష్టికి రావడం ఆ సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. అప్రంటీస్ పూర్తి చేసిన ఇలాంటి విద్యార్థులంతా సమాజానికి ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. కాగా తెలుగుదేశం హయాంలోనే మెడికల్ కాలేజీల ప్రస్థానం మొదల్కెందని, రాష్ట్రంలో వేల సంఖ్యలో సీట్లు ఉన్నాయంటే గతంలో తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్న చర్యలు తీసుకువచ్చిన సంస్కరణలే కారణమన్నారు. ప్రస్తుతం మెడికల్ కాలేజీ గురించి వైసిపి వాళ్ళు దుష్ప్రచారం చేస్తున్నారని, వాళ్ళ హయాంలో తెచ్చామని చెబుతున్న మెడికల్ కాలేజీకి శాశ్వత భవనాలు ఎందుకు నిర్మించలేకపోయారని ప్రశ్నించారు. ఆర్ అండ్ బి అతిథి గృహం వెనుక ఇంద్రభవనాన్ని తలపించే రీతిలో రెండువైపులా ప్రవేశం ఉండేలా వైసిపి కార్యాలయం నిర్మించుకున్నారు. వైకాపా వారికి దానిపై ఉన్న శ్రద్ధ మెడికల్ కాలేజీ నిర్మాణంలో ఏమైందని ప్రశ్నించారు. ఎంతసేపూ జగన్ గొప్పలు చెప్పుకోవడమే తప్ప సాధారణ విద్యార్థుల గురించి ఏమాత్రం వైకాపా వారికి కనీస అవగాహన లేదని మండిపడ్డారు. మెడికల్ కాలేజీ భవనాల నిర్మాణం ఎవరి హయాంలో ఎంతెంత అయ్యాయో ఆత్మ విమర్శ చేసుకుని మాట్లాడితే మంచిదని సూచించారు. సెకండ్ ఇయర్‌లోకి వచ్చిన విద్యార్థులకు హాస్టల్ వసతి కూడా కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ 15 నెలల్లోనే పూర్తిచేశామని చాలా గర్వంగా చెబుతున్నామన్నారు. అంతేకాదు డా అల్లు రామలింగయ్య హోమియోపతి మెడికల్ కళాశాల విషయంలో విద్యార్థులకు నష్టం కలిగించే విధంగా వైకాపా ప్రభుత్వం వ్యవహరించారన్నారు. సదరు కళాశాలలో పిజి సీట్లు వైసిపి నిర్వాకం వల్లే పోయాయని, కూటమి అధికారంలోకి వచ్చాక ప్రిన్సిపల్ విజ్ఞప్తి మేరకు మా ఎంపీ పురందేశ్వరి చొరవతో ప్రిన్సిపల్‌ను ఢిల్లీ పంపించి కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి వారిని కలిపించి పిజి సీట్లు పునరుద్ధరించేలా చేయడం జరిగిందని, తాము అలా చేయడం వల్ల రాజమండ్రితో పాటు గుడివాడ, కడపకు కూడా మేలు జరిగిందన్నారు. దానికి అనుగుణంగా ఏవైతే అండర్ టేకింగ్ ఇచ్చామో వాటికి అనుగుణంగా అవుట్ సోర్సింగ్‌లో ఎంప్లాయిమెంట్ ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ప్రతి విషయంలో దుష్ప్రచారం చేయడం వైసిపి వాళ్లకు అలవాటుగా మారిందని మండిపడ్డారు. వారు అధికారంలో ఉన్న 2024 వరకూ ఎంత పర్సంటేజ్ నిర్మించారు. కూటమి అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే ఎంత పర్సంటేజీ నిర్మాణం అయ్యింది. లెక్కలు వేసుకుంటే కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి, వారిది పబ్లిసిటీని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల వినియోగంపై రైతులకు విస్తృతంగా అవగాహన కలిగించాలి

## -పంటలవారీగా ఎరువుల వినియోగ విధానంపై వాల్ పోస్టర్లు, కరపత్రాలు ముద్రించి రైతు సేవా కేంద్రాలు, సొసైటీలలో రైతులకు అందుబాటులో ఉంచాలి-ఎరువుల సరఫరా, పంపిణీలపై అధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి టెలి కాన్ఫరెన్స్

ఏలూరు న్యూస్ ,సెప్టెంబర్ 9 తెలుగు రాష్ట్రం ప్రతినిధి,

మోతాదుకు మించి ఎరువుల వినియోగం వలన కలిగే అనర్థాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వ్యవసాయాధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎరువుల సరఫరా, పంపిణీలపై మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుండి సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఎరువులకు ఎటువంటి కొరతా లేదని, రైతుల అవసరాలకు సరిపడా ఉన్నాయని, అయినప్పటికీ సాగులో నిర్దేశించిన మోతాదుకు కంటే ఎక్కువ పరిమాణంలో ఎరువులు వినియోగం కారణంగా భూసారం దెబ్బతినడంతోపాటు, మనుషుల ఆరోగ్యాలకు ఎన్నో దుష్ప్రభావాలు కలుగుతాయన్న విషయాలపై వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు అవగాహన కలిగించాలన్నారు. జిల్లాలో ఏ పంటకు ఏ రకమైన ఎరువులు ఏ మోతాదులో ఏ విధంగా ఎరువులు వినియోగించాలనే అంశంపై రైతు సేవా కేంద్రాలలో రైతులకు అవగాహన కలిగించాలని, ఈ అంశంపై ముద్రించిన వాల్ పోస్టర్లు,



కరపత్రాల ద్వారా రైతులకు తెలియజేయాలని, సొసైటీలలో, రైతు సేవ కేంద్రాలలో రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. ఉద్యానవన రైతులకు కూడా ఏ పంటకు ఏ రకమైన ఎరువులు ఏ మోతాదులో ఏ విధంగా ఎరువులు వినియోగించాలనే అంశంపై అవగాహన కలిగించాలన్నారు. అవగాహన కార్యక్రమాల వివరాలను వ్యవసాయ శాఖ యాప్ నందు అప్లోడ్ చేయాలన్నారు. అదేవిదంగా నానో ఎరువుల వినియోగంపై కూడా రైతులకు అవగాహన కలిగించాలన్నారు. జిల్లాలోని అగ్రికల్చర్ అసిస్టెంట్లు అందరూ యాప్ ని డౌన్లోడ్ చేసుకుని రైతు సేవ కేంద్రాల పరిధిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమాల వివరాలను అప్లోడ్ చేయాలన్నారు. ఎరువుల పంపిణీలో రైతులకు ఉన్న సాగు విస్తీర్ణం, సాగు చేస్తున్న పంట, తదితర సాంకేతికపరమైన అంశాలను పరిగణనలోనికి తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా సొసైటీలలో ప్రస్తుతం ఉన్న ఎరువుల నిల్వలు, రాబోయే వారానికి అవసరమైన ఎరువుల వివరాలపై కలెక్టర్ ఆరా తీశారు. ఎరువుల పంపిణీలో ఎదురయ్యే ఆన్లైన్ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని సొసైటీల కార్యదర్శులతో ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ వ్యవసాయాధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ హబీబ్ భాషా, జిల్లా సహకార అధికారి ఆరిమిల్లి శ్రీనివాస్, మార్కెఫెడ్ జిల్లా మేనేజర్ సిహెచ్. ప్రసాద్ గుప్త, మండల వ్యవసాయ శాఖాధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల పంపిణీలో ప్రోటో కాల్ పాటించని అధికారులు





ఎటపాక, సెప్టెంబర్ 9 (తెలుగురాష్ట్రం విలేఖరి):

రేషన్ కార్డులు పంపిణీలో అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని వైస్ ఎంపీపీ పెనుబల్లి కుమారి గన్నవరం ఎంపీటీసీ కంటే రాజు ఆరోపించారు. మంగళవారం ఎటపాక మండలం కేంద్ర పరిధిలో ఉన్నటువంటి పలు గ్రామాలలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీలో ప్రజా ప్రతినిధులకు ముందుస్తు సమాచారం ఇవ్వడం లేదన్నారు. ప్రజా ప్రతి నిధులు లేకుండా స్థానిక నాయకులు చేతులతో రేషన్ కార్డులు పంపిణీ సరైన పరిమాణం కాదని వారు వాపోయారు.ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పెన్షన్లు, సంక్షేమ పథకాలు పంపిణీలో ప్రజా ప్రతినిధులు కన్నా ముందు నాయకులు అని చెప్పుకునే వారికే అధికారులు ప్రాధాన్యం ఇస్తున్నారని వారు వాపోయారు. ఇకనైన అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులను గుర్తించి వారికి ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ముందుస్తు సమాచారం ఇవ్వాలని కోరారు.

# సుబ్బమ్మ దేవి హై స్కూల్ స్థలాలను కాపాడండి




ఏలూరు సెప్టెంబర్ 9 తెలుగు రాష్ట్రం ప్రతినిధి

సుబ్బమ్మ దేవి హై స్కూల్ నందు పిల్లలు ఆడుకునే ఆట స్థలాన్ని కబ్జాదారుల నుండి రక్షించాలని పిల్లల ఆట స్థలాన్ని స్కూలుకి అప్పగించాలని సిపిఎం ఏలూరు నగర కమిటీ నాయకులు జే గోపి, ఏం ఇస్సాకు డిమాండ్ చేశారు. ఏలూరు నగరం నడిబొడ్డున ఉన్నటువంటి సుబ్బమ్మ దేవి హై స్కూల్ పిల్లల ఆట స్థలాన్ని గత కొన్ని సంవత్సరాలుగా కబ్జాదారుల కోరల నుండి కాపాడాలంటూ నగర ప్రజలు డిమాండ్ చేస్తున్నప్పటికీ ఆచరణలో ప్రభుత్వాలు విఫలమవ్వడాన్ని నిరసిస్తూ సిపిఎం ఏలూరు నగర కమిటీ నాయకత్వంలో ఆక్రమణలు గురైన స్థలం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నగర కమిటీ నాయకులు జె గోపి ఎం ఇస్సాకు మాట్లాడుతూ ఏలూరు నగరంలో ప్రభుత్వ స్థలాలను కబ్జా కారుల నుండి రక్షించాలని దొంగ డాక్యుమెంట్లతో ఏళ్ల తరబడి కోర్టుల నుండి థియేటర్లు తెచ్చుకోవడం అక్రమ కట్టడాలు నిర్మిస్తున్న చర్యలు తీసుకోకపోవడం నగరపాలక సంస్థ నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుందని విమర్శించారు. పేద ప్రజలు ప్రభుత్వ నిధుల భూములలో గుడిసెలు వేసుకుంటే గంటల వ్యవధిలోనే తొలగించే ప్రభుత్వాలు బడా బాబులు ప్రభుత్వ పెద్దల సహకారం ఉన్నటువంటి కబ్జాదారుల నుండి స్కూలు స్థలాన్ని కూడా కాపాడకపోవడం ప్రభుత్వ వైఖరిని తెలియజేస్తుందని అన్నారు. దశాబ్దాలుగా సాగుతున్న శుభమాదేవి హై స్కూల్ పిల్లల ఆట స్థలాన్ని స్కూలుకి అప్పచెప్పేవరకు సిపిఎం పార్టీ పోరాడుతుందని తెలియజేశారు. స్టే ఆర్డర్లు తెచ్చుకుంటూ బరితెగుస్తున్న అక్రమార్కుల పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నగరంలో చెరువులు, కుంటలు, పిల్లల ఆట స్థలాలు, పార్కులు అక్రమార్కుల, కబ్జాదారుల నుండి రక్షించడంలో ఏలూరు నగరపాలక సంస్థ, రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా విఫలమయ్యాయి అని విమర్శించారు. నగరంలో స్థానిక సమస్యలపై దశల వారి పోరాటాలకు సిపిఎం పార్టీ సిద్ధమైందని ప్రజలందరూ తమ మద్దతును ప్రకటించాలని కోరారు ఈ ఆందోళన కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి వెంకట్రావు ఎం సుధారాణి కుమారి సూర్య కిరణ్ గాంధీ తదితరులు నాయకత్వం వహించారు.

## సూపర్ సిక్స్ - సూపర్ హిట్

# సభా ఏర్పాట్లు పరిశీలన



అనంతపురం జిల్లా సెప్టెంబర్ 9 తెలుగు రాష్ట్రం ప్రతినిధి

కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు గారు పాల్గొనే “” సూపర్ సిక్స్ – సూపర్ హిట్ “” సభకు అనంతపురం జిల్లా “ ధర్మవరం నియోజకవర్గం “ లో వాహనాలలో వచ్చే అభిమానులు అందరికి భోజనాలు ఏర్పాటు చేసే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న. ధర్మవరం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీ రామ్. ధర్మవరం నియోజకవర్గం టూర్ ప్రోగ్రాం కోర్డినేటర్ అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావుతో. నియోజకవర్గం పార్టీ పరిశీలకులు N N. కుమార్. టీడీపీ ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలమూరి ధర్మపాల్, స్థానిక మండల పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజల పూర్తి ఆరోగ్య భద్రత నాది

- సోనియా కుటుంబానికి కేవలం 1గంటలో సుమారు రూ:1.50.లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్. ఓ. సీ. పత్రాలు అందజేసిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి
- నాణ్యమైన వైద్యం కోసం ప్రభుత్వం రూ, వేల కోట్లు మంజూరు
- పేద ప్రజల మెరుగైన వైద్యానికి గొప్ప వరం ముఖ్యమంత్రి సహాయనిది రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి
- నూజివీడు నియోజకవర్గంలో మెరుగైన వైద్యం కోసరం ఆర్థిక భరోసా
- సుమారు.రూ.1.50లక్షల, ఎల్. ఓ. సీ పత్రాము అందజేసిన మంత్రి

నూజివీడు, సెప్టెంబర్ 9 తెలుగు రాష్ట్రం ప్రతినిధి



పేదల నాణ్యమైన వైద్యం కోసరం ప్రభుత్వం వేల కోట్లు కేటాయించిందని, డబ్బులు లేక మెరుగైన వైద్యానికి నోచుకోక అపత్కాలంలో ఉన్న నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి, అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు నియోజకవర్గంలో ఆగిరపల్లి మండలంలో అడవినెక్కలం గ్రామానికి చెందిన డి, సోనియా కుటుంబానికి రూ.1.50లక్షల ఎల్. ఓ. సీ. పత్రాన్ని బాధిత కుటుంబాలకు అందజేసిన మంత్రి, సోనియా కుటుంబ సభ్యులు తాము ఆర్ధిక ఇబ్బందులు వలన మెరుగైన వైద్యం చేయించుకోలేక బాధపడుతున్నామని, ఏలిన వారు అర్ధకంగా ఆదుకోవాలని మంత్రివర్యులను కోరగా తక్షణమే స్పందించి, సుమారు, రూ.1.50లక్షల ఎల్. ఓ. సీ. పత్రాన్ని అందజేసారు. మంత్రివర్యులు గతంలో వైద్యం చేయించుకున్న వారు కూడా వైద్యం చేయించుకున్న బిల్లులను మా కార్యాలయంలో అందజేస్తే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం వెంటనే అందజేస్తానన్నారు. మెరుగైన వైద్యానికి కూటమి ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుందని ప్రజలంతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని ప్రజలంతా మెరుగైన వైద్యాన్ని సద్వినియోగం చెసుకోవలన్నారు. రాష్ట్ర మంత్రి పార్థసారథికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న మా కుటుంబాన్ని దేవుడి లా ఆదుకొన్నారని ఇలాంటి మంత్రి కి జీవితాంతం రుణపడి ఉంటామని, తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు, కుటుంబ సభ్యులు తమ హర్షాన్ని కృతజ్ఞతను తెలియజేసారు,ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప రాష్ట్రపతి ఎన్నికలో పాల్గొని, ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్

ఏలూరు సెప్టెంబర్ 9 తెలుగు రాష్ట్రం ప్రతినిధి




ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన ఓటు వినియోగించుకున్నారు. ఈ ఎన్నిక కోసం ఇతర టిడిపి ఎంపీలతో కలిసి ఉదయం 9.30లకు పార్లమెంట్ కి చేరుకున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పార్లమెంటు భవనంలోని ఎఫ్- 101 వసుధ హాల్ లో జరుగుతున్న పోలింగ్ లో పాల్గొని ఓటు వేసారు. అంతకు ముందు ఉదయం 10 గంటలకు ప్రధాని మోడీ తొలి ఓటు వేశారు. ఆనంతరం తమకు కేటాయించిన సీరియల్ నంబర్ల ప్రకారం వివిధ పార్టీల ఎంపీలు వరుసగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. సాయంత్రం ఐదు గంటల వరకు ఈ ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతుంది. ఆరు గంటలకు ఓట్ల కౌంటింగ్ చేపడతారు. పార్లమెంట్లో ఇప్పుడున్న బలాబలాల ప్రకారం ఎన్డీఏ అభ్యర్థి గెలుపు సునాయాసమేనని భావిస్తున్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలో పార్టీలకు విప్ వర్తించదు. రహస్య బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించే ఈ ఎన్నికలో ఏ పార్టీ ఎంపీ అయినా తమకు నచ్చిన అభ్యర్థికి ప్రాధాన్యతా క్రమంలో ఓటు వేసుకోవచ్చు. ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ , ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డిల మధ్య పోరు జరుగుతోంది. ఎంపీలకు గులాబీ రంగు బ్యాలెట్ పత్రాలు ఇచ్చారు. ?మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలనుకున్న అభ్యర్థి పేరు ఎదురుగా 1 అంకె, రెండో ప్రాధాన్యతా ఓటు వేయాలనుకున్న అభ్యర్థి పేరుకు ఎదురుగా 2 అంకె వేస్తారు. ఓట్ల లెక్కింపులో మొదటి ప్రాధాన్యత ఓట్లు ఇద్దరికీ సమానంగా వస్తే, రెండో ప్రాధాన్యతా ఓట్లను లెక్కించి ఎక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థిని విజేతగా ప్రకటిస్తారు. ఉపరాష్ట్రపతి ఎన్నిక సందర్భంగా సోమవారం సాయంత్రం ఢిల్లీ వచ్చిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఎంపీలతో సమావేశమయ్యారు. ఈ ఎన్నికలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎంపీలకు నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా ఒక ప్రకటన విడుదల చేసిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్ ఘనవిజయం సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

# పార్టీ ఉనికి కోసమే వైసీపీ డ్రామాలు

## ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

ఏలూరు సెప్టెంబర్ 9 తెలుగు రాష్ట్రం ప్రతినిధి



వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ ఐదేళ్ల అరాచకాలకు విసిగిపోయిన ఏపీ ప్రజలు ఆ పార్టీని ఘోరంగా ఓడించారన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

– ఉపరాష్ట్రపతి ఎన్నికల సందర్భంగా ఢిల్లీలో ఉన్న ఎంపీ పుట్ట మహేష్ కుమార్ ను మీడియా ప్రతినిధులు కలిశారు. వైసీపీ ప్రభుత్వం చంద్రబాబుని అరెస్ట్ చేసి రెండేళ్లు అయిన సందర్భంగా నాటి సంఘటనలు గుర్తు చేసినప్పుడు స్పందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.. చంద్రబాబుగారు వంటి ఒక సీనియర్, విజనరీ లీడర్ ను, వైసీపీ పెద్దలు కేవలం వాళ్ళ ఆనందం కోసం తప్పుడు కేసు పెట్టి అరెస్ట్ చేసినప్పుడు ఎంతో బాధపడ్డామన్నారు. నాడు వైసీపీ పార్టీ చేసిన అరాచకాలకి ప్రజలు సరైన తీర్పు ఇచ్చారని, అయినప్పటికీ తమ అస్తిత్వాన్ని కాపాడుకోవడం కోసం లేని సమస్యలను సృష్టిస్తూ అన్నదాత పోరు పేరుతో ఆందోళనలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత లేదని, కావలసినంత యూరియాను కేంద్రం సరఫరా చేస్తోందని, రైతులు వైసీపీ అసత్య ప్రచారాలను నమ్మరని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రైతులందరూ సంతోషంగా ఉన్నారని, ఇటీవల తమ కృషి ఫలించి పామాయిల్ రైతులకు గిట్టుబాటు ధర కంటే అధికంగా లభిస్తోందని, అదనపు కొనుగోళ్లకు అనుమతులు వచ్చి పొగాకు రైతులు కూడా ఆనందంగా ఉన్నారనన్నారు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో సంక్షేమ కార్యక్రమాలతో పాటు పరిశ్రమలు, ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళుతూ రాష్ట్రం అభివృద్ధి పథంలో వెళుతుంటే చూసి ఓర్వలేని వైసీపీ నాయకులు కేవలం తమ ఉనికి చాటుకోవడానికి అసత్య ప్రచారాలతో శాంతి భద్రతలకు భంగం కలిగించేందుకు ప్రయత్నిస్తున్నారని, వీటిని ప్రజలు గమనిస్తున్నారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విమర్శించారు.

# రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువులు పంపిణీ చేస్తాం : జిల్లా వ్యవసాయాధికారి ఎస్.కె. హబీబ్ భాషా

ఏలూరు సెప్టెంబర్ 9 తెలుగు రాష్ట్రం ప్రతినిధి

రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువులు పంపిణీ చేస్తామని, ఎరువుల పంపిణీ విషయంలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని జిల్లా వ్యవసాయాధికారి ఎస్.కె. హబీబ్ బాషా విజ్ఞప్తి చేశారు. పోలవరం మండలం ప్రగడపల్లిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ లో ఎరువుల పంపిణీని మంగళవారం హబీబ్ భాషా పరిశీలించారు. ఈ సందర్భంగా హబీబ్ భాషా మాట్లాడుతూ జిల్లాలో యూరియా, ఎరువులకు ఎటువంటి లేదని ప్రతీ రైతుకు వారి అవసరాలకు తగినవిధంగా ఎరువులు అందిస్తామన్నారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దన్నారు. ప్రగడపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ లో ప్రస్తుతం 12. 6 మెట్రిక్ టన్నుల ఎరువులు నిల్వలు ఉన్నాయని, మరో 25 మెట్రిక్



టన్నులు ఎరువులను మంగళవారం సాయంత్రానికి చేరుకున్నాయన్నారు. అదేవిధంగా జిల్లెళ్లగూడెం, వింజరం రైతు సేవా కేంద్రాలకు 12. 5 మెట్రిక్ టన్నుల చొప్పున మంగళవారం సాయంత్రానికి చేర్చడం జరిగిందని, ప్రతీ రైతు అవసరాలకు అనుగుణంగా ఎరువులు సరఫరా చేస్తామని, రైతులు ఆందోళన చెందవద్దని హబీబ్ భాషా విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలోని రైతుల ఎరువుల అవసరాలను జిల్లా కలెక్టర్ ను ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటున్నారని, రైతుల అవసరాల మేరకు అవసరమైన ఎరువులను జిల్లాకు సరఫరా చేస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ కూడా మండల స్థాయిలోను, సొసైటీలలోనూ వారం నకు అవసరమైన ఎరువులను ముందుగానే తెలుసుకుని వాటి సరఫరాకు చర్యలను తీసుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా సొసైటీలో ఉన్న ఎరువుల నిల్వలు, పంపిణీని హబీబ్ భాషా పరిశీలించారు. పోలవరం తహసీల్దార్, వ్యవసాయాధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.

https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

# యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయి....

- అసత్య ప్రచారాలతో వైసిపి కుటిల రాజకీయం....
- వానపల్లి సొసైటీకి వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు....



**కొత్తపేట, సెప్టెంబర్ 09 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

రాష్ట్రంలో, జిల్లాల్లో,కొత్తపేట నియోజకవర్గంలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలియజేశారు. మంగళవారం వానపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లో ఆయన ఆకస్మికంగా పర్యటించారు. సొసైటీలో యూరియా నిల్వలు గురించి ఆరా తీశారు. నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని తెలుసుకోవడంతో పాటుగా అక్కడ ఉన్న రైతులతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కొత్తపేట నియోజకవర్గంలో 4500 బస్తాల యూరియా సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. మొత్తం నియోజకవర్గంలో 180 టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. ఇప్పటికే ఆలమూరు మండలంలో వరి పంటకు ఎరువుల వినియోగం పూర్తయిందని తెలిపారు. వైసిపి నాయకులు ఏమి చేయాలో తెలియక అసత్య ప్రచారాలతో యూరియా అంశాన్ని తెరపైకి తెచ్చారని వ్యాఖ్యానించారు. యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్న గత సంవత్సరం ఈ సమయానికి ఎన్ని బస్తాల యూరియా రైతులకు అందిందో అంతకుమించి ఈ సంవత్సరం సరఫరా జరిగిందని అయినా వైసీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. అందుకె క్షేత్రస్థాయిలో పర్యటించి నిజా నిజాలను ప్రజలకు తెలియజేయాలని వానపల్లి సొసైటీని సందర్శించడం జరిగిందన్నారు. రూ.265 కు యూరియా బస్తా రైతులకు అందుబాటులో ఉన్నాయని వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఏ చిన్న ఇబ్బంది వచ్చినా వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆ ఇబ్బందులను తొలగిస్తుందని తెలిపారు. గతంలో మామిడి రైతులకు ఇబ్బంది వచ్చిన సందర్భంలోనూ, పొగాకు రైతులకు ఇబ్బందులు ఏర్పడిన సందర్భంలోనూ, ఉల్లి రైతులకు ఇబ్బందులు ఏర్పడిన సందర్భంలోనూ తక్షణమే ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిష్కరించిందని ఎమ్మెల్యే బండారు తెలిపారు. వైసీపీ నాయకుడు జగన్ మోహన్ రెడ్డి అవగాహన లేకుండా యూరియా అంశంపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రపంచంలో ఎక్కడ ఏది జరిగినా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ముడిపెట్టి దుష్ప్రచారం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. హెరిటేజ్ ఫ్రెష్ లలో ఉల్లిపాయలు అమ్ముతున్నారని ఆయన మాట్లాడడం ఇందుకు నిదర్శనం అన్నారు. హెరిటేజ్ ఫ్రెష్ లను చంద్రబాబు నాయుడు గతంలో ఎప్పుడో అమ్మి వేశారని అయినా ఈ విధంగా అబద్ధాలు ప్రచారం చేయటం జగన్మోహన్ రెడ్డికి మామూలైపోయిందన్నారు. వైసిపి జిల్లా నాయకులు సైతం జిల్లాలో ఎక్కడ యూరియా కొరత లేకపోయినా ఇష్టా రీతిన దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. తెలుగుదేశం నాయకులు బ్లాక్ మార్కెట్ కి యూరియాను తరలించారని అవాకులు చవాకులు పేలుతున్నారన్నారు. అబద్ధాలు చెబుతున్న వైసీపీ నాయకులకు చెంపపెట్టులా ప్రతి పిఏసిఎస్ లలో యూరియా నిల్వలు రైతులకు అందుబాటులోనే ఉన్నాయని తెలిపారు. రైతులెవ్వరు ఈ దుష్ప్రచారాన్ని విశ్వసించాల్సిన పని లేదన్నారు. గతంలో వైసిపి హయాంలో రైతుల్ని నానా ఇబ్బందులు పెట్టినా ఆ పార్టీ నాయకులు నేడు రైతులను అడ్డం పెట్టుకొని రాజకీయం చేయాలి అని అనుకుంటే కుదరదన్నారు. ఈ అంశాన్ని రైతులు సైతం గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో పల్లి భీమరావు,గనిశెట్టి వీరేష్,పోలాబత్తుల సుబ్రహ్మణ్యం,మాకే నాగభూషణం, దునబోయిన ఏడుకొండలు,అప్పారి శ్రీను,మెడిది వెంకటేశ్వరరావు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో వైద్యులదే ముఖ్యపాత్ర

## గవర్నరు అబ్దుల్ నజీర్



**విజయవాడ సెప్టెంబర్ 09 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడంలో వైద్యులదే ముఖ్యపాత్ర అని గవర్నరు అబ్దుల్ నజీర్ తెలిపారు. 'మందులు వ్యాధులను నయం చేస్తాయి. కానీ వైద్యులు చిరునవ్వుతో పలకరింపే రోగులను నయం చేయగలదు' అని మానసిక వైద్యుడు, విశ్లేషకుడు కార్ల్‌జంగ్ వ్యాఖ్యలను ఈ సందర్భంగా గవర్నరు ఉటంకించారు. విజయవాడ ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ 27, 28 స్నాతకోత్సవం తుమ్మలపల్లి క్షేత్రయ్య వారి కళాక్షేత్రంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా పట్టాలు, బంగారు పతకాలు సాధించిన విద్యార్థులకు వాటిని ప్రదానం చేశారు. వైద్య విద్యలో రాష్ట్రం అన్ని విధాలుగా అగ్రగామిగా దూసుకుపోతోందన్నారు. స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఢిల్లీ నేషనల్ హార్ట్ ఇన్‌స్టిట్యూట్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఒపి యాదవ్ మాట్లాడుతూ.. ఎన్‌టిఆర్ యూనివర్సిటీ నుంచి (గౌరవ డాక్టరేట్) తీసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆరోగ్య సంరక్షణను వేగంగా మారుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

# యూరియా కొరతపై అన్నదాత పోరు

## రైతన్నకు బాసటగా అమలాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ

**అమలాపురం, సెప్టెంబర్ 09 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**




ఎరువుల బ్లాక్ మార్కెట్ పై ఈరోజు నియోజకవర్గ కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ గారి ఆధ్వర్యం లో పెద్దయెత్తున బైక్ ర్యాలీ పై తరలి వచ్చిన రైతులు,
మరియు వారికి అండగా వైఎస్సార్సీపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా RDO కార్యాలయం నందు వినతి పత్రం అందజేసిన అమలాపురం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ డా:పినిపే శ్రీకాంత్. ఎమ్మెల్సీలు కుడిపూడి సూర్యనారాయణ రావు. బొమ్మి ఇజ్రాయిల్. ముమ్మిడివరం నియోజకవర్గ మాజీ MLA పొన్నాడ సతీష్ ,రాజోలు మాజీ ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు. వైసీపీ పార్టీ అమలాపురం పట్టణ అధ్యక్షుడు సంసాని చంద్రశేఖర్. వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లి బోయినా శ్రీనివాసరావు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ యూరియా సహా రైతులకు అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చెయ్యాలని పంటలకు గిట్టుబాటు ధర పెంచాలని కూటమి ప్రభుత్వం రైతుల పట్ల చేస్తున్న అన్యాయాన్ని అరికట్టేందుకు వైసీపీ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మట్టపర్తి నాగేంద్ర. పందిరి శ్రీహరి. కుడిపూడి భాగ్యలక్ష్మి. రెడ్డి నాగేంద్ర మని గుత్తుల చిరంజీవి. బద్రి బాబ్జి కుడుపూడి భరత్ భూషణ్. కాశి ముని కుమారి. జిన్నూరి వెంకటేశ్వరరావు. గోవ్వల రాజేష్. చిట్టూరి పెదబాబు ఉండ్రు వెంకటేష్. విత్తనాల మూర్తి. తోరం గౌతం. కాశి రామకృష్ణ. కర్రీ సతీష్. నాతి శ్రీనివాస్. చిత్రపు రామకృష్ణ.షేక్ అబ్దుల్ ఖాదర్ కముజు రమణ. వేగిరాజు సాయి రాజుపందిరి సుబ్బరాజు. గుమ్మల్ల సురేష్. ఉండ్రు బాబ్జి. సుధా గణపతి. మద్దెంశెట్టి ప్రసాద్. తదితరులు పాల్గొన్నారు

## మల్టీపర్పస్ గోడౌన్లను తక్షణమే

# వినియోగంలోకి తీసుకురావాలి



**భీమవరం, సెప్టెంబర్ 09 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

జిల్లాలో నిర్మాణం పూర్తిఅయిన మల్టీపర్పస్ గోడౌన్లను తక్షణమే వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సహకార శాఖలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాకు నాబార్డ్ మంజూరు చేసిన 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన 24 మల్టీ పర్పస్ గోడౌన్స్ లో 14 పూర్తి చేయడం జరిగిందని, ఇంకా 10 గోడౌన్ల నిర్మాణాలను పూర్తి చేయాల్సి ఉందన్నారు. ప్రస్తుతానికి పూర్తయిన 14 గోడౌన్లు వాడ్రా రిజిస్ట్రేషన్లను కూడా పూర్తి చేసి, పిఏసిఎస్ లకు అప్పగించడం జరిగిందన్నారు. ఇప్పటికే పూర్తయిన గోడౌన్లను తక్షణమే వినియోగంలో తీసుకురావాలని ఆదేశించారు. కౌలు రైతులకు డిసిసిబి బ్యాంక్ విస్తృతంగా పంట రుణాలు అందజేయాలని ఆదేశించారు. ప్రాథమిక వ్యవసాయ క్రెడిట్ సొసైటీలను అత్యున్నత సంస్థలకు, గ్రామాలను, నగరాలకు, మండలాలను, ప్రపంచ మార్కెట్లకు, రాష్ట్ర డేటాబేస్‌లను, అంతర్జాతీయ డేటాబేస్‌లకు అనుసంధానించడంలో డేటాబేస్ ప్రధాన పాత్ర పోషిస్తుందని, తద్వారా సహకార సంస్థల విస్తరణను ప్రోత్సాహంగా ఉంటుందన్నారు. జిల్లాలో ఉన్న మొత్తం 688 సొసైటీలను జనవరి 31, 2025 నాటికి నూరు శాతం కంప్యూటరైజేషన్ చేయడంతో పాటు, నేషనల్ కోఆపరేషన్ డేటా బేస్ పోర్టల్ లో ఆడిట్ రిపోర్ట్ లను కూడా అప్లోడ్ చేయడం జరిగిందని తెలిపారు. సహకార సంస్థల ద్వారా భారతదేశంలో నాణ్యమైన విత్తనాల ఉత్పత్తిని పెంచడంలో భారతీయ బీజ్ సహకార సమితి లిమిటెడ్ (బిబిఎస్ఎస్ఎల్) సహాయం చేస్తుందన్నారు. దీని వలన దిగుమతి చేసుకున్న విత్తనాలపై ఆధారపడటాన్ని తగ్గించడం, వ్యవసాయ ఉత్పత్తిని మెరుగుపరచడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతం అందించడం జరుగుతుందన్నారు. బిబిఎస్ఎస్ఎల్ లో జిల్లాలోని 121 సంఘాలు సభ్యత్వానికి దరఖాస్తు చేసుకున్నాయని, 98 సంఘాలు సభ్యత్వం పొందాయన్నారు. పాడి పరిశ్రమ, మత్స్య సహకార సంఘాలు రాబోయే ఐదు సంవత్సరాలలో ప్రతి పంచాయతీ, గ్రామాన్ని కవర్ చేస్తూ 2 లక్షల కొత్త బహుళార్థసాధక పిఎసిఎస్ లు గా కానీ, లేదా ప్రాథమిక పాడి పరిశ్రమ, మత్స్య సహకార సంఘాలను ఏర్పాటు చేయడానికి ఒక ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహకార శాఖ అధికారి మురళీకృష్ణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, మత్స్య శాఖ ఏడి ప్రసాదరావు, నాబార్డ్ డీడియం నిష్యంత్ లింగారెడ్డి, డిసిసిబి జిఎం కే.శ్రీనివాస్, ఆప్కాబ్ డిపిడిఎం పి.పరమేష్, మార్కెటింగ్ శాఖ డిఈ రామారావు, %గ్గా% డిప్యూటీ సీఈవో, డీఎస్ఓ సరోజ, ఎఫ్సిఐ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించవద్దు...

## పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి..

### సిపిఎం ఆధ్వర్యంలో నిరసన..

**ఏలూరు సెప్టెంబర్ 9 తెలుగు రాష్ట్రం ప్రతినిధి**




విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించవద్దని..పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ఏలూరులో కొత్త బస్టాండ్ సమీపంలోని వంతెన వద్ద మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. అదానీ మీటర్లు వద్దు.. పెంచిన విద్యుత్ ఛార్జీలు రద్దు చేయాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె. శ్రీనివాస్, ఆర్.లింగరాజు, డి.ఎన్.వి.డి ప్రసాద్ మాట్లాడారు. గత ఎన్నికల ముందు విద్యుత్ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏరు దాటిన తర్వాత తెప్ప తగలబెట్టిన చందంగా వ్యవహరించడం అన్యాయమని విమర్శించారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టండని లోకేష్ పిలుపునిచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు ప్రజలపై భారంపడేలా విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఏ విధంగా బిగిస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికే వ్యాపార సంస్థలకు, షాపులకు స్మార్ట్ మీటర్లు బిగించారని ఈ స్మార్ట్ మీటర్లతో బిల్లుల భారం పెరిగిందన్నారు. పైగా ఇప్పుడు గృహ వినియోగదారులకు స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని, దొంగ చాటుగా ప్రజలు ఆమోదం లేకుండా మీటర్లు బిగించడం దుర్మార్గమన్నారు. బిగించిన స్మార్ట్ మీటర్లకు బిల్లు ఇవ్వడం లేదని చెప్పారు. ఒకేసారి బిల్లుల భారం మోత మోగించే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. స్మార్ట్ మీటర్లు అయ్యే ఖర్చు ప్రజలే భరించాలని, అదాని కంపెనీకి లాభాలు కట్టబెట్టేందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై విద్యుత్ భారాలు వేస్తున్నాయని విమర్శించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మరలా ట్రూ ఆఫ్ చార్జీలు పేరుతో ప్రజలపై రూ.12 వేల కోట్లు భారం వేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు, పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రజా ఉద్యమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పి.మంగరాజు, ఎస్.మహంకాళి రావు, తామా ముత్యాలమ్మ,నగర కార్యదర్శి పంపన రవికుమార్, నగర కమిటీ సభ్యులు వైయస్ కనకారావు, జె.గోపి, నాయకులు కె.లెనిన్, సిరి బత్తుల సీతారామయ్య, పలువురు సిపిఎం నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా బాలల సంక్షేమ సమితి కార్యకలాపాలపై

# మూడు నెలలకోసారి నివేదిక సమర్పించాలి



**ఏలూరు సెప్టెంబర్ 9 తెలుగు రాష్ట్రం ప్రతినిధి**

జిల్లా బాలల సంక్షేమ సమితి కార్యకలాపాలను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మంగళవారం కలెక్టరేట్లో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఇంతవరకు సిడబ్ల్యుసి ఏలూరు వారి ముందు హాజరు పరిచిన పిల్లల వివరములు వారి ప్రస్తుత పరిస్థితి వారి యొక్క కేసు వివరములు అన్నింటితో కూడిన సమగ్ర నివేదికను అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా బాలల సంక్షేమ సమితి కి సంబంధించి ప్రతీ మూడు నెలలకు ఒకసారి వారి కార్యకలాపాలపై నివేదిక సమర్పించాలని, బాలల సంక్షేమ సమితి లోని బాలల సంరక్షణకు తీసుకుంటున్న చర్యల వివరాలను తెలియ జేయాలని కలెక్టర్ ఆదేశించారు. చేయడం జరిగినది. ఇప్పటివరకు సదరు సిడబ్ల్యుసి ఏలూరు వారి ముందు హాజరు పరిచిన పిల్లల వివరములు వారు ఒక ప్రస్తుత పరిస్థితి వారి యొక్క కేసు వివరములు అన్నింటితో కూడిన సమగ్ర నివేదికను అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ సి చైర్పర్సన్ పుచ్చల వెంకటేశ్వరరావు, ఐసిడిఎస్ పీడీ శారద, బాలల సంక్షేమ సమితి సభ్యులు హైమావతి రాజేశ్వరరావు సిబ్బంది లక్ష్మి, జ్యోతి, జిల్లా బాలల సంరక్షణ అధికారి డాక్టర్ సి.హెచ్ సూర్యచక్రవేణి, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 12న ఏలూరు కలెక్టరేట్లో 'దిశ' సమావేశం

**ఏలూరు సెప్టెంబర్ 9 తెలుగు రాష్ట్రం ప్రతినిధి**

జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం ఈ నెల 12వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు ఏలూరు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో జిల్లా కలెక్టర్, జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొంటారని శ్రీహరి తెలియజేసారు.

# పిఎంఈజిపిపై విస్తృతంగా అవగాహన కల్పించాలి..

## జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..

**ఏలూరు సెప్టెంబర్ 9 తెలుగు రాష్ట్రం ప్రతినిధి**





జిల్లాలో ప్రధాన మంత్రి ఉపాధికల్పనా పథకం(పిఎంఈజిపి)అంశాలపై నిరుద్యోగ యువతలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశం జరిగింది. సమావేశంలో అజెండా అంశాలు, పెండింగ్ ధరఖాస్తుల పురోగతి, ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రధాన మంత్రి ఉపాధికల్పనా పథకాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకునేందుకు పెద్దఎత్తున ధరఖాస్తులు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ పథకం ద్వారా లబ్దిపొందేందుకు ధరఖాస్తు విధానం, సబ్సిడీ, అర్హతగల యూనిట్ల వివరాలు, సంబంధిత అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు.ఈ పథకం కింద 18 సంవత్సరాలు నిండిన వారు ఎవరైనా తయారీపరిశ్రమలకు గరిష్టంగా రూ. 50 లక్షల వరకు సర్వీసు యూనిట్స్ కు గరిష్టంగా రూ. 20 లక్షల తో పరిశ్రమల ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. జిల్లాలోని మూడు డివిజన్ లలో పిఎంఈజిపి వర్క్ షాపు లు నిర్వహించి ఈ పథకం సద్వియోగంకు మరిన్ని ధరఖాస్తులు వచ్చేలా యువతను ప్రోత్సహించాలన్నారు. ఆయా నియోజకవర్గాల్లో ఎంఎస్ ఎంఈ పార్కుల ఏర్పాటుకు సంబంధించి భూ సేకరణకు సంబంధించిన అంశాలపై కలెక్టర్ సమీక్షించి సంబంధిత అధికారులకు దిశా, నిర్ధేశం చేశారు. కార్పెట్ క్లస్టర్ కు సంబంధించి జియో ట్యాంగింగ్ కు అవసరమైన చర్యలను చేపట్టాలన్నారు. ఐటిడిఏ పరిధిలో బ్లాక్ రైస్, రెడ్ రైస్ ప్యాకింగ్, వ్యవసాయ, ఉధ్యానవన అనుబంధ ఉపాధియూనిట్లు ఏర్పాటుకు తీసుకున్న చర్యలను ఆమె సమీక్షించారు. జిల్లాలో ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్లకు సంబంధించి 83 ధరఖాస్తులు అందగా, ఇప్పటికే 13 యూనిట్లకు బ్యాంకురుణం మంజూరైయిందని మరో 21 పెండింగ్ లో వున్న యూనిట్ల మంజూరు సత్వరం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంఎస్ ఎంఈల అభివృద్ధికి దోహదపడే కార్యక్రమాలను విస్తృతం చేయాలన్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వ విధి, విధానాలను తెలియజేసే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. రానున్న 10 రోజుల్లో ఈజాబ్ డూయింగ్ బిజినెస్ సంబంధించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా పరిశ్రమల అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులను సమన్వయం చేసుకుని కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టాలన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ధరఖాస్తు చేసుకున్న 861 మంది ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు సంబంధించి 754 ధరఖాస్తులకు సింగిల్ విండో ద్వారా అనుమతులు మంజూరు చేశామన్నారు. నిర్ధిష్టకాలపరిమిత లోపు ఉన్న మరో 107 ధరఖాస్తులు త్వరితగతిన మంజూరు పరిష్కరించాలన్నారు. జిల్లాలో 2 పరిశ్రమలకు సంబంధించి రూ.34.39 లక్షలు పెట్టుబడి రాయితీ కింద అందించేందుకు ఆమోదం తెలిపారన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, జిల్లా పరిశ్రమల అధికారి సుబ్రహమణ్యేశ్వరరావు, పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ జోనల్ మేనేజరు కె. బాజ్జి, లీడ్ బ్యాంక్ మేనేజరు డి. నీలాద్రి, స్కిల్ డెవలప్ మెంట్ అదికారి ఎన్. జితేంద్ర, ఎఫ్ఎస్ఎంఇ స్టేట్ కన్వీనర్ ఎం. వేణుగోపాల్, కాలుష్యనియంత్రణా మండలి ఈఈ వెంకటేశ్వరరావు, సాంఘీక సంక్షేమ శాఖ జెడి వై. విశ్వమోహనరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నరు.

# ఒకరినొకరు పలకరించుకోకుండానే వెళ్లిపోయిన భారత్, పాక్ కెప్టెన్లు

- ఆసియా కప్ 2025 కెప్టెన్ల ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఘటన
- కరచాలనం చేసుకోని భారత కెప్టెన్ సూర్యకుమార్, పాక్ కెప్టెన్ సల్మాన్
- ప్రెస్ మీట్ ముగియగానే వేదిక నుంచి వెళ్లిపోయిన పాక్ సారథి
- ఇతర దేశాల కెప్టెన్లతో ముచ్చటించిన టీమిండియా కెప్టెన్ సూర్య
- సెప్టెంబర్ 14న జరగనున్న ఇండియా-పాకిస్థాన్ మ్యాచ్
- ఈ ఘటనతో దాయాదుల పోరుపై మరింత పెరిగిన ఉత్కంఠ




క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఆసియా కప్ 2025 టోర్నీకి ముందే వాతావరణం వేడెక్కింది. మంగళవారం యూఏఈలో ఏషియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) నిర్వహించిన కెప్టెన్ల ప్రెస్ కాన్ఫరెన్స్‌లో చోటుచేసుకున్న ఓ ఆసక్తికర ఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సమావేశంలో భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా ఒకరినొకరు పలకరించుకోకుండా, కనీసం కరచాలనం కూడా చేసుకోకుండా వెళ్లిపోవడం చర్చనీయాంశమైంది.

ఈ టోర్నీలో పాల్గొంటున్న ఎనిమిది జట్ల కెప్టెన్లు ఈ మీడియా సమావేశానికి హాజరయ్యారు. సమావేశం ముగిసిన వెంటనే పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్, హాంకాంగ్, ఒమన్ కెప్టెన్లతో కలిసి హడావుడిగా వేదిక దిగి వెళ్లిపోయాడు. మరోవైపు, భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మాత్రం అక్కడే ఉండి అఫ్గానిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ కెప్టెన్లతో కాసేపు సరదాగా మాట్లాడాడు. వారితో షేక్ హ్యాండ్ ఇచ్చి, ఆలింగనం చేసుకున్న తర్వాతే అక్కడి నుంచి వెళ్లాడు. ఈ పరిణామం దాయాదుల మధ్య ఉన్న తీవ్రమైన పోటీతత్వానికి అద్దం పడుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుత టీ20 ప్రపంచ ఛాంపియన్, ఆసియా కప్ డిఫెండింగ్ ఛాంపియన్‌గా భారత్ ఈ టోర్నీలో బరిలోకి దిగుతోంది. మరోవైపు, ఇటీవల యూఏఈ, అఫ్గానిస్థాన్‌లతో జరిగిన ట్రై-సిరీస్‌ను గెలిచి పాకిస్థాన్ మంచి ఫామ్‌లో ఉంది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 14న దుబాయ్ అంతర్జాతీయ స్టేడియంలో ఈ రెండు జట్ల మధ్య జరగనున్న గ్రూప్-ఏ మ్యాచ్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజా ఘటనతో ఈ మ్యాచ్‌పై ఉత్కంఠ మరింత రెట్టింపైంది.













# ఆసియా కప్ రికార్డుల్లో పాకిస్థాన్ టాప్...

## మరి మన ఇండియా పరిస్థితి ఏంటి భయ్యా ?

ఆసియా కప్ చరిత్రలో భారత్, శ్రీలంక ఆధిపత్యం ఎప్పుడూ కొనసాగుతూనే ఉంది. భారత్ ఎనిమిది సార్లు, శ్రీలంక ఆరు సార్లు ఈ టైటిల్‌ను గెలుచుకున్నాయి. ఇప్పటివరకు ఈ టోర్నమెంట్ 16 సార్లు జరిగింది, ఇందులో టీ20 ఫార్మాట్‌ను రెండుసార్లు ఉపయోగించారు. ఇప్పుడు 2025 ఎడిషన్ మూడోసారి టీ20 ఫార్మాట్‌లో జరగబోతోంది. ఈ సందర్భంగా టీ20 ఆసియా కప్ చరిత్రలో అతిపెద్ద విజయాల గురించి తెలుసుకుందాం.



### టీ20లో అతిపెద్ద విజయం పాకిస్తాన్‌ది

టీ20 ఫార్మాట్‌లో ఆసియా కప్‌లో అతిపెద్ద విజయం రికార్డు పాకిస్తాన్ పేరిట ఉంది. 2022లో పాకిస్తాన్, హాంకాంగ్‌ను 155 పరుగుల తేడాతో ఓడించింది. ఈ జాబితాలో భారత్ రెండో స్థానంలో ఉంది. అదే ఏడాది అఫ్గానిస్థాన్‌ను భారత్ 101 పరుగుల తేడాతో ఓడించింది. టీ20 ఏషియా కప్‌లో 100 పరుగుల కన్నా ఎక్కువ తేడాతో గెలిచిన మ్యాచ్‌లు ఈ రెండే.

### టాప్ 5 టీ20 ఆసియా కప్ విజయాలు:

- పాకిస్తాన్ వర్సెస్ హాంకాంగ్: పాకిస్తాన్ 155 పరుగుల తేడాతో గెలుపు (2022)
- భారత్ వర్సెస్ అఫ్గానిస్థాన్: భారత్ 101 పరుగుల తేడాతో గెలుపు (2022)
- యూఏఈ వర్సెస్ ఒమన్: యూఏఈ 71 పరుగుల తేడాతో గెలుపు (2016)
- అఫ్గానిస్థాన్ వర్సెస్ హాంకాంగ్: అఫ్గానిస్థాన్ 66 పరుగుల తేడాతో గెలుపు (2016)
- బంగ్లాదేశ్ వర్సెస్ యూఏఈ: బంగ్లాదేశ్ 51 పరుగుల తేడాతో గెలుపు (2016)

### ఇతర ముఖ్యమైన విజయాలు:

భారత్ వర్సెస్ బంగ్లాదేశ్: భారత్ 45 పరుగుల తేడాతో గెలుపు.
భారత్ వర్సెస్ హాంకాంగ్: భారత్ 40 పరుగుల తేడాతో గెలుపు.
బంగ్లాదేశ్ వర్సెస్ శ్రీలంక: బంగ్లాదేశ్ 23 పరుగుల తేడాతో గెలుపు.
శ్రీలంక వర్సెస్ పాకిస్తాన్: శ్రీలంక 23 పరుగుల తేడాతో గెలుపు.
యూఏఈ వర్సెస్ అఫ్గానిస్థాన్: యూఏఈ 16 పరుగుల తేడాతో గెలుపు.

### వన్డే ఆసియా కప్‌లో రికార్డు

వన్డే ఫార్మాట్‌లో అతిపెద్ద విజయం రికార్డు భారత్ పేరిట ఉంది. 2008లో భారత్, హాంకాంగ్‌ను 256 పరుగుల తేడాతో ఓడించింది. వన్డే ఏషియా కప్ చరిత్రలో 250o పరుగుల తేడాతో గెలిచిన ఏకైక మ్యాచ్ ఇదే.

### భారత్ వర్సెస్ పాకిస్తాన్ హెడ్ టు హెడ్ రికార్డు

ఆసియా కప్ చరిత్రలో భారత్, పాకిస్తాన్ జట్లు ఇప్పటివరకు 19 సార్లు తలపడ్డాయి. ఇందులో భారత్ 10 మ్యాచ్‌లలో గెలవగా, పాకిస్తాన్ 6 మ్యాచ్‌లలో గెలిచింది. మిగతా మ్యాచ్‌లు ఫలితం లేకుండా ముగిశాయి. ఈ రెండు జట్ల మధ్య జరిగే మ్యాచ్‌ను అభిమానులు అత్యంత ఉత్కంఠగా చూస్తారు.

# ఆసియాకప్ ఆరంభం:

## టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆఫ్ఘానిస్థాన్




అబుదాబీ: క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఆసియాకప్-2025 గ్రాండ్‌గా ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్ తొలి మ్యాచ్‌లో ఆఫ్ఘానిస్థాన్, హాంగ్‌కాంగ్ జట్లు తలపడుతున్నాయి. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన అఫ్ఘానిస్థాన్ తొలుత బ్యాటింగ్ చేసేందుకు ముందుకు వచ్చింది. ఆసియాకప్ కంటే ముందు ఆఫ్ఘానిస్థాన్.. పాకిస్థాన్, యుఎఇలతో ముక్కోణపు సిరీస్ ఆడింది. ఆ సిరీస్‌తో మంచి ఫామ్‌లోకి వచ్చిన అఫ్ఘానిస్థాన్ జట్టు ఈ మ్యాచ్‌లోనూ అదే జోరును కొనసాగించాలని భావిస్తోంది. ఈ మ్యాచ్‌లో గుల్బదిన్ నైబ్ ఆఫ్ఘాన్ జట్టులోకి వచ్చాడని కెప్టెన్ రషీద్ ఖాన్ తెలిపాడు. ఆ తర్వాత తమకు కూడా తొలుత బౌలింగ్ చేయాలని అనుకున్నామని హాంగ్‌కాంగ్ కెప్టెన్ యాసిం ముర్తజా అన్నాడు. యువ కల్వాన్ చాల్లు ఈ పెద్ద వేదికపై ఎలా ఆడుతాడో చూడాలని ఉందని కెప్టెన్ యాసిం అన్నాడు.

### ఆఫ్ఘన్‌కు ఎదురుదెబ్బ... ఆరంభంలోనే రెండు వికెట్లు డౌన్

కికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఆసియా కప్ 2025 టోర్నమెంట్ మంగళవారం అబుదాబిలో ప్రారంభమైంది. గ్రూప్ బిలో భాగంగా జరుగుతున్న తొలి మ్యాచ్‌లో పసికూన హాంకాంగ్‌తో తలపడుతున్న ఆఫ్ఘనిస్థాన్ జట్టుకు ఆరంభంలోనే గట్టి షాక్ తగిలింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నప్పటికీ, పవర్‌ప్లేలోనే రెండు కీలక వికెట్లను కోల్పోయి కష్టాల్లో పడింది. షేక్ జాయెద్ స్టేడియం వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్థాన్ ఇన్నింగ్స్‌ను దూకుడుగా ప్రారంభించినా, హాంకాంగ్ బౌలర్లు వెంటనే పుంజుకున్నారు. ప్రమాదకర ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్ (8) జట్టు స్కోరు 25 పరుగుల వద్ద ఔటయ్యాడు. ఆయుష్ శుక్లా బౌలింగ్‌లో అతను క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఆ వెంటనే, మరో కీలక బ్యాటర్ ఇబ్రహీం జద్రాన్ (1) కూడా పెవిలియన్ చేరాడు. అతీక్ ఇక్బాల్ వేసిన ఓవర్‌లో జద్రాన్ ఔటవ్వడంతో, ఆఫ్ఘన్ కేవలం ఒక్క పరుగు తేడాతో రెండు ముఖ్యమైన వికెట్లను నష్టపోయింది. హాంకాంగ్ బౌలర్లు కట్టుదిట్టమైన బౌలింగ్‌తో ఆఫ్ఘన్ బ్యాటర్లపై ఒత్తిడి పెంచారు. పవర్‌ప్లే ముగిసేసరికి ఆఫ్ఘనిస్థాన్ 6 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 41 పరుగులు చేసింది. తాజా సమాచారం అందేసరికి, ఆఫ్ఘన్ జట్టు 7 ఓవర్లలో 2 వికెట్లకు 56 పరుగులు చేసింది. ప్రస్తుతం క్రీజులో సెదికుల్లా అటల్ (27), మహమ్మద్ నబీ (18) ఉన్నారు. వీరిద్దరూ వికెట్ల పతనాన్ని అడ్డుకుని జట్టును ఆదుకునే ప్రయత్నం చేస్తున్నారు.

# కేకేఆర్‌లో అవమానం.. అసలు కారణం బయటపెట్టిన శ్రేయస్ అయ్యర్!



టీమిండియా స్టార్ బ్యాటర్, పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తన పాత ఫ్రాంచైజీ కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)ను వీడటంపై సంచలన వ్యాఖ్యలు చేశాడు. కేకేఆర్‌లో తనకు దక్కాల్సినంత గౌరవం లభించలేదని, అందుకే ఆ జట్టును వీడాల్సి వచ్చిందని పరోక్షంగా వెల్లడించాడు. ఇటీవల ఓ ప్రముఖ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అయ్యర్ ఈ కీలక విషయాలను బయటపెట్టాడు. ఐపీఎల్ 2024 సీజన్ తర్వాత శ్రేయస్ అయ్యర్ కేకేఆర్‌ను వీడి మెగా వేలంలో పంజాబ్ కింగ్స్‌కు మారిన విషయం తెలిసిందే. అయితే, కేకేఆర్ కెప్టెన్‌గా ఉన్నప్పటికీ ఆ జట్టును ఎందుకు వీడారనే దానిపై ఇప్పటివరకు ఉన్న ఊహాగానాలకు తాజాగా తన మాటలతో తెరదించాడు. పంజాబ్ కింగ్స్‌లో తనకు లభిస్తున్న మద్దతు గురించి అయ్యర్ వివరిస్తూ, "ఒక కెప్టెన్‌గా, ఆటగాడిగా నేను జట్టుకు ఎంతో ఇవ్వగలను. నాకు సరైన గౌరవం లభిస్తే ఏదైనా సాధించగలను. పంజాబ్ జట్టులో నాకు అదే దొరికింది. కోచ్‌లు, మేనేజ్‌మెంట్, ఆటగాళ్లు.. ఇలా అందరూ నాకు పూర్తి మద్దతు ఇచ్చారు" అని తెలిపాడు. ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన ఉత్సాహంతో పంజాబ్ జట్టులోకి అడుగుపెట్టానని, తన అనుభవాన్ని, సూచనలను వారు ఎంతో గౌరవించారని అయ్యర్ అన్నాడు. "ఇక్కడ మేనేజ్‌మెంట్, కోచ్‌లతో జరిగే ప్రతి మీటింగ్‌లో నేను పాల్గొంటాను. వ్యూహరచనలో నన్ను భాగం చేస్తారు. ఇలాంటి వాతావరణంలో పనిచేయడమంటే నాకెంతో ఇష్టం" అని చెప్పాడు. ఇదే తరహా ప్రమేయం, గౌరవం కోల్‌కతా జట్టులో తనకు లభించలేదనే విషయాన్ని ఆయన మాటలు స్పష్టం చేశాయి. ఈ వ్యాఖ్యలతో కేకేఆర్ నుంచి అయ్యర్ బయటకు రావడానికి గల అసలు కారణం ఇదేనని క్రీడా వర్గాల్లో చర్చ మొదలైంది.

# అర్ధరాత్రి ఆసుపత్రికి రోహిత్ శర్మ..

## అభిమానుల్లో మొదలైన ఆందోళన..?



**భారత వన్డే జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ ఈ రోజుల్లో అంతర్జాతీయ క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. ఈ క్రమంలో సెప్టెంబర్ 08న అర్ధరాత్రి కోకిలాబెన్ ఆసుపత్రిలో కనిపించాడు. దీంతో ఆయన అభిమానులు కంగారు పడుతున్నారు. ఈ మేరకు వీడియో తెగ వైరలవుతోంది.**


భారత వన్డే జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ అభిమానులకు అర్ధరాత్రి ఒక కీలక వార్త బయటకు వచ్చింది. రోహిత్ శర్మ రాత్రి కోకిలాబెన్ ఆసుపత్రిలో కనిపించాడు. ఇది సోషల్ మీడియాలో అతని అభిమానులను ఆందోళనకు గురిచేసింది. అసలు ఏమైందోనని తెలుసుకునేందుకు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. రోహిత్ శర్మ ఆసుపత్రిలో చేరడానికి కారణం వెల్లడి కానప్పటికీ, క్రికెట్ అభిమానులు అతనికి శుభాకాంక్షలు తెలిపారు. రోహిత్ శర్మ వీడియో కూడా సోషల్ మీడియాలో చాలా వేగంగా వైరల్ అవుతోంది.

### ఫిట్‌నెస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన రోహిత్..

ఇటీవలే రోహిత్ బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఫిట్‌నెస్ పరీక్షకు వెళ్లాడు. అతను ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లోకి తిరిగి రావడానికి ఇది ఒక కీలక అడుగు. 2025 మధ్యలో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచినప్పటి నుంచి రోహిత్ అంతర్జాతీయ క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. మే నెలలో అతను టెస్ట్ క్రికెట్‌కు రిటైర్ అయ్యాడు. రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడటం చూడటానికి అతని అభిమానులు చాలా ఆసక్తిగా ఉన్నారు. రోహిత్ ఇప్పుడు అక్టోబర్‌లో అంతర్జాతీయ క్రికెట్ ఆడనున్నాడు. మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం భారత జట్టు ఆస్ట్రేలియాలో పర్యటించనుంది.

# ఆ ఘటన తర్వాత చాలా రోజులు నోట మాట రాలేదు.. ఇన్నాళ్లకు మౌనం వీడిన దినేష్ కార్తీక్

**రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) ఐపీఎల్ 2025 టైటిల్ గెలిచిన తర్వాత బెంగళూరులో అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఈ సంబరాల సందర్భంగా బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వెలుపల జూన్ 4, 2025న జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. లోపల ఆటగాళ్లు సంబరాలు చేసుకుంటుండగా, వెలుపల అభిమానులు ప్రాణాలు కోల్పోవడంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఆర్‌సీబీ ఫ్రాంచైజీ, ఆటగాళ్లు స్పందించకపోవడంపై కూడా చాలామంది ఆగ్రహం వ్యక్తం చేశారు.**



కోచ్ దినేష్ కార్తీక్, ఇండియా టుడే సౌత్ కాన్‌క్లేవ్‌లో మొదటిసారి మాట్లాడారు. ఆ రోజు జరిగిన సంఘటనను ఆయన గుర్తు చేసుకుంటూ.. ఆ విషాదం తమ ఆటగాళ్లందరినీ తీవ్ర షాక్‌కు గురి చేసిందని చెప్పారు.

ఈ ఘటనపై చాలా నెలల పాటు మౌనంగా ఉన్న ఆర్‌సీబీ బ్యాటింగ్ ఆటగాళ్లు ఏం మాట్లాడాలో, ఎలా స్పందించాలో తెలియని స్థితిలో ఉన్నారని ఆయన అన్నారు. "మేము బెంగళూరులో ఉన్నాము. మేము ఒక ఈవెంట్‌కు వెళ్లమని చెప్పారు. కానీ మేము అక్కడికి వెళ్ళినప్పుడు మమ్మల్ని వెనక్కి పంపించారు. అప్పుడు ఏం జరిగిందో కూడా మాకు అర్థం కాలేదు. మేము కేవలం క్రీడాకారులం. ఇలాంటి సంఘటన జరిగినప్పుడు ఎలా స్పందించాలో తెలియదు. ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పినప్పుడు, దానిని ఎలా మార్చగలం. అది మారి ఉంటే బాగుండు అని కోరుకుంటున్నాను" అని దినేష్ కార్తీక్ చెప్పారు. ఆ విషాదం తర్వాత ఆటగాళ్లంతా మౌనంగా ఉండిపోయారని కార్తీక్ తెలిపారు. "ఆర్‌సీబీకి అంత పెద్ద అభిమానుల బలం ఉంది. కానీ, ఆ సంఘటన మా సంబరాలన్నింటినీ నాశనం చేసింది. నేను చూసిన వాటిలో అది అత్యంత బాధాకరమైన విషయాలలో ఒకటి. ఆ తల్లిదండ్రులు, కుటుంబాలు ఎలాంటి బాధను అనుభవిస్తున్నారో నేను ఊహించలేను. వారికి ఏదో ఒక విధంగా సహాయం చేయగలమని నేను ఆశిస్తున్నాను" అని ఆయన అన్నారు. ఈ దుర్ఘటన జరిగిన దాదాపు మూడు నెలల తర్వాత ఆగస్టు 28న ఆర్‌సీబీ దీనిపై స్పందించింది. బాధితుల కుటుంబాలను ఆదుకోవడానికి ఒక కార్యక్రమాన్ని ప్రకటించింది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా నిరోధించడానికి ఆర్‌సీబీ కేర్స్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఆ సోషల్ మీడియా పోస్ట్‌లోనే దినేష్ కార్తీక్ మొదటిసారిగా స్పందించి, బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. "జూన్ 4న తమ ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలందరికీ నా హృదయపూర్వక సానుభూతి. మీరు పడిన బాధను నేను ఊహించలేను. ఈ క్లిష్ట సమయంలో మీకు శక్తి ఇవ్వాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు.

CINIMA NEWS
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

# ‘నా ఫోటోలు వీడియోలను వాడుతున్నారు’
## ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన ఐశ్వర్య రాయ్



న్యూఢిల్లీ : అనుమతి లేకుండా తన ఫోటోలు, వీడియోలు వాడుతున్నారని ప్రముఖ సినీనటి ఐశ్వర్య రాయ్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన వ్యక్తిగత హక్కులను కాపాడాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. కొంత మంది వ్యక్తులు తన పేరు, చిత్రాలు ఏఐ ఆధారిత అశ్లీల కంటెంట్ లో అనధికారికంగా వాడుతున్నారని, వాటిని వినియోగించకుండా నిరోధించాలని కోరారు. సినీనటి తరఫున సీనియర్ అడ్వకేట్ సందీప్ సేథీ వాదిస్తూ ” పూర్తిగా అసత్యమైన సన్నిహిత ఫోటోలు ఇంటర్నెట్‌లో ప్రచారం అవుతున్నాయి. ఎవరికీ ఆమె ఫోటోలు, పేరు వాడుకునే హక్కు లేదు. ఒక వ్యక్తి ఆమె పేరు, ఫొటోలతో డబ్బు వసూలు చేస్తున్నాడు. ఆమె పేరును, రూపాన్ని వారి ఇష్టానుసారం వాడటం దురదృష్టకరం ” అని కోర్టుకు వివరించారు.

**ఫొటోలను టీ షర్ట్‌లపై ముద్రించి !**

కొందరు వ్యక్తులు ఐశ్వర్య ఫొటోలను మార్ఫింగ్ చేసి ఉపయోగించుకుంటున్నారని ఆమె తరఫు న్యాయవాది సందీప్ సేథి న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. ఆమె ఫొటోలను టీ షర్ట్‌లపై కూడా ముద్రించి అమ్ముతూ డబ్బులు వసూలు చేస్తున్నారని వెల్లడించారు. అనుమతి లేకుండా ఆమె చిత్రాలను ఉపయోగించుకొనే అధికారం ఎవరికీ ఉండబోదని స్పష్టం చేశారు. ఏఐతో ఐశ్వర్య చిత్రాలను రూపొందించి యూట్యూబ్ ఛానల్స్ వారు అసభ్యకరమైన వీడియోలు చేస్తున్నారని కోర్టులో వాదించారు. దీనికి సంబంధించిన పూర్తి ఆధారాలను కూడా కోర్టుకు సమర్పించినట్లు ఆయన చెప్పారు. అయితే ఈ కేసుపై తదుపరి విచారణ వచ్చే ఏడాది జనవరి 15న జరగనుంది.

**ఆరాధ్య బచ్చన్ పై ప్రచారాలు ॐ**

%అంతకుముందు ఆరాధ్య బచ్చన్ తీవ్ర అనారోగ్యంతో ఉన్నారని, ‘ఇక లేరు’ అంటూ గతంలో ఆమె కుమార్తెపై వచ్చిన కథనాలకు ఐశ్వర్య ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. కొన్ని యూట్యూబ్ ఛానళ్లు చేస్తున్న ప్రచారంపైనా ఆమె న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దానిపై విచారణ జరిపిన కోర్టు తీవ్రంగా స్పందించింది. ప్రతి చిన్నారిని గౌరవంగా చూడాలని, పిల్లల ఆరోగ్యానికి సంబంధించి తప్పుదోవ పట్టించే సమాచారం వ్యాప్తి చేయడాన్ని చట్టం సహించబోదని, వాటిని వెంటనే తొలగించాలని ఆదేశించింది.




# జెన్నిఫర్ లోపెజ్ ఐకానిక్ డ్రెస్..
## గూగుల్ చరిత్రనే మార్చేసింది..

**2000 గ్రామీ అవార్డ్స్‌లో జెన్నిఫర్ లోపెజ్ ధరించిన గ్రీన్ డ్రెస్ - ఆ డ్రెస్ ఫొటోల కోసం ఇంటర్నెట్‌లో వెల్లువెత్తిన సెర్చ్‌లు**

**అప్పట్లో గూగుల్‌లో ఫొటోలు చూపించే ఫీచర్ లేకపోవడంతో యూజర్ల నిరాశ**

**యూజర్ల డిమాండ్‌తో ‘గూగుల్ ఇమేజెస్’ ఫీచర్ ఆవిష్కరణ - 2001 జులైలో అధికారికంగా ప్రారంభమైన ఇమేజ్ సెర్చ్ ఇంజిన్**

మనం రోజూ వాడే గూగుల్ ఇమేజెస్ ఫీచర్ ఎలా ప్రారంభమైందో తెలుసా? దాని వెనుక ఓ ఆసక్తికరమైన కథ ఉంది. ఓ హాలీవుడ్ స్టార్ ధరించిన డ్రెస్సే.. నేడు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది వినియోగిస్తున్న ఈ అద్భుతమైన ఫీచర్‌కు కారణమైంది. ఆ డ్రెస్ వేసుకున్నది ప్రముఖ అమెరికన్ గాయని, నటి జెన్నిఫర్ లోపెజ్. వివరాల్లోకి వెళ్తే, 2000వ సంవత్సరంలో జరిగిన గ్రామీ అవార్డుల వేడుకకు జెన్నిఫర్ లోపెజ్ హాజరయ్యారు. ఆ కార్యక్రమంలో ఆమె ధరించిన ఆకుపచ్చ రంగు వెర్సాస్ జంగిల్ డ్రెస్ ఒక్కసారిగా ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆ డ్రెస్‌లో ఆమె ఫొటోలను చూసేందుకు లక్షలాది మంది నెటిజన్లు ఒకేసారి గూగుల్‌లో వెతకడం ప్రారంభించారు. కానీ, ఆ సమయంలో గూగుల్‌లో కేవలం టెక్స్ట్ ఆధారిత సెర్చ్ ఫలితాలు, అంటే వెబ్‌సైట్ లింకులు మాత్రమే కనిపించేవి. దీంతో ఫొటోలు కనిపించక యూజర్లు తీవ్రంగా నిరాశ చెందారు. ఒకే ఫొటో కోసం ఇంత భారీ స్థాయిలో సెర్చ్‌లు రావడం గూగుల్ యాజమాన్యాన్ని ఆలోచనలో పడేసింది. ప్రజలు కేవలం సమాచారం చదవడానికే కాకుండా, చిత్రాలను చూడటానికి కూడా ఎంతగా ఆసక్తి చూపుతున్నారో వారు గ్రహించారు. అప్పటి గూగుల్ సీఈఓ ఎరిక్ స్మిత్ ఈ విషయాన్ని గుర్తించి, వెంటనే ఫొటోల కోసం ప్రత్యేకంగా ఒక సెర్చ్ ఇంజిన్ అవసరమని నిర్ణయించారు. ఈ ఆలోచన ఫలితమే ‘గూగుల్ ఇమేజెస్’. 2001 జులైలో ఈ ఫీచర్‌ను అధికారికంగా ప్రారంభించారు. తొలి దశలోనే సుమారు 250 మిలియన్ల ఫొటోలను యూజర్లకు అందుబాటులోకి తెచ్చారు. అలా, ఒక ఫ్యాషన్ స్టేట్‌మెంట్ అనుకోకుండా టెక్నాలజీ చరిత్రలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికింది. జెన్నిఫర్ లోపెజ్ డ్రెస్ కేవలం ఫ్యాషన్ ప్రపంచంలోనే కాకుండా, టెక్నాలజీ చరిత్రలోనూ ఒక మైలురాయిగా నిలిచిపోయింది.



# భానుప్రియను
## మరచిపోలేకపోతున్న ఫ్యాన్స్!

తెలుగు తెరకి అందమైన కాటుక కళ్లను పరిచయం చేసిన కథానాయిక భానుప్రియ. వెండితెర దిశగా అడుగులు వేసిన మంగభాను .. భానుప్రియగా మారడం వెనుక ఎంతో కృషి ఉంది. అప్పట్లో కాస్తరంగు తక్కువగా ఉన్నవారికి అవకాశాలు అంతంత మాత్రంగా ఉండేవి. అయినా సావిత్రి .. వాణిశ్రీ సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసుకుని భానుప్రియ తన ప్రయాణాన్ని ప్రారంభించారు. అలా భానుప్రియ కెమెరా ముందుకు వచ్చారు. విశాలమైన కళ్లు .. చలాకీ చూపులు .. చక్కని పలువరుస .. ఆకర్షణీయమైన నవ్వు .. ఆకట్టుకునే వాయిస్ భానుప్రియ ప్రత్యేకతలుగా అప్పటి విశ్లేషకులు రాసుకొచ్చారు. అలాంటి భానుప్రియ వరుస అవకాశాలను అందుకోవడానికీ .. స్టార్ డమ్ ను దక్కించుకోవడానికి ఎక్కువ సమయం తీసుకోలేదు. నటన పరంగా .. గ్లామర్ పరంగా .. డాన్సుల పరంగా తనకి గట్టి పోటీగా ఉన్న విజయశాంతి – రాధలను తట్టుకుని నిలబడటానికి భానుప్రియ మరింత కష్టపడవలసి వచ్చింది. అందుకు ఆమె నేర్చుకున్న క్లాసికల్ డాన్స్ ఎంతో ఉపయోగపడింది. ఐదు భాషల్లో అనేక చిత్రాలలో నటించిన భానుప్రియ, ఆ తరువాత కేరక్టర్ ఆర్టిస్టుగాను కొన్ని సినిమాలలో నటించారు. ఆ తరువాత ఆమె ఎక్కడా కనిపించలేదు. వైవాహిక జీవితంలోని ఒడిదుడుకులు .. భర్త మరణం ఆమెను కుంగదీశాయని చెప్పుకున్నారు. జ్ఞాపకశక్తి తగ్గడం వలన తనకి డైలాగ్స్ గుర్తుండటం లేదనీ, అందువలన సినిమాలు మానేశానని ఆమె ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. ఇది జరిగి చాలాకాలమే అవుతుంది. ఆ తరువాత ఆమె గురించి ఏమీ తెలియకుండా పోయింది. దాంతో ఆమెను గురించిన సమాచారం ఏదైనా లభిస్తుందేమోనని అభిమానులు సెర్చ్ చేస్తూనే ఉన్నారు.

# పవన్ ‘ఓజీ’ నుంచి జపనీస్ బీట్.. వీడియో వదిలిన తమన్



**సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానున్న ‘ఓజీ’**

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ‘ఓజీ’ సినిమా నుంచి ఓ అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్న ఎస్.ఎస్. తమన్, సోషల్ మీడియా వేదికగా అభిమానులకు ఓ స్పెషల్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఈ సినిమా కోసం స్వరపరిచిన ఓ ప్రత్యేక జపనీస్ మ్యూజిక్ బీట్‌కు సంబంధించిన మేకింగ్ వీడియోను ఆయన పంచుకున్నారు. ఈ వీడియో ఇప్పుడు ఇంటర్నెట్‌లో వేగంగా వైరల్ అవుతోంది. ‘ఓజీ’ చిత్రంలో నేపథ్య సంగీతంలో భాగంగా ఈ జపనీస్ బీట్ వినిపిస్తుందని తమన్ వెల్లడించారు. ఈ ప్రత్యేకమైన మ్యూజిక్ విన్న అభిమానులు సినిమాపై అంచనాలను మరింత పెంచుకుంటున్నారు. సుజీత్ దర్శకత్వంలో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న ఈ చిత్రం ఒక పవర్‌ఫుల్ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది. ‘సాహో’ తర్వాత సుజీత్ డైరెక్ట్ చేస్తున్న సినిమా కావడంతో ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. ఈ చిత్రంలో పవన్ కల్యాణ్ ‘ఓజాస్ గంభీర’ అనే శక్తిమంతమైన గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపించనున్నారు. ఆయన సరసన ప్రియాంకా మోహన్ హీరోయిన్‌గా నటించగా, బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ విలన్‌గా తెలుగు తెరకు పరిచయం అవుతున్నారు. ప్రకాశ్ రాజ్, శ్రియారెడ్డి, అర్జున్ దాస్ వంటి ప్రముఖ నటులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు చివరి దశలో ఉన్న ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

# డైరెక్టర్‌గా షారుఖ్ తనయుడు.. ట్రైలర్‌లో మెరిసిన రాజమౌళి, ఆమిర్ ఖాన్

## దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్న షారుఖ్ ఖాన్ తనయుడు ఆర్యన్ ఖాన్



బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ కుమారుడు ఆర్యన్ ఖాన్, నటుడిగా కాకుండా దర్శకుడిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించబోతున్న విషయం తెలిసిందే. ఆయన దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న తొలి వెబ్ సిరీస్ ‘బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్’. తాజాగా ఈ సిరీస్‌కు సంబంధించిన ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేయగా, దీనికి విశేష స్పందన లభిస్తోంది. ముఖ్యంగా ఈ ట్రైలర్‌లో తెలుగు దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కనిపించడం తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేక ఆసక్తిని కలిగిస్తోంది. ఈ సిరీస్‌లో యువ నటుడు లక్ష్య కథానాయకుడిగా నటిస్తున్నారు. ఇటీవలే ‘కిల్’ చిత్రంతో లక్ష్య మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇక ఈ సిరీస్‌లో అతిథి పాత్రలు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. రాజమౌళితో పాటు బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్ట్ ఆమిర్ ఖాన్, ప్రముఖ దర్శకనిర్మాత కరణ్ జోహార్, స్వయంగా షారుఖ్ ఖాన్ కూడా కీలక అతిథి పాత్రల్లో మెరవనున్నారు. వీరంతా ట్రైలర్‌లో కనిపించి సందడి చేశారు.ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్, రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు సంయుక్తంగా ఈ ప్రతిష్ఠాత్మక సిరీస్‌ను నిర్మిస్తున్నాయి. ఈ వెబ్ సిరీస్‌ను సెప్టెంబర్ 18 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. తండ్రి నటుడిగా శిఖరాగ్ర స్థాయికి చేరగా, తనయుడు దర్శకుడిగా ఎలాంటి ముద్ర వేస్తాడని బాలీవుడ్ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

# సినీ సెలబ్రిటీలకు బెదిరింపులు..

**పోలీసుల అదుపులో ఎక్సైజ్ కానిస్టేబుల్**

**హైదరాబాద్‌లో వెలుగుచూసిన ఘటన**

**ఎక్సైజ్ కానిస్టేబుల్ ఉమామహేశ్వరరావును అదుపులోకి తీసుకున్న టాస్క్ ఫోర్స్ అధికారులు**

**డ్రగ్స్ కేసులో ఇరికిస్తానంటూ సినీ సెలబ్రిటీలకు బెదిరింపులు**

పలువురు సినీ ప్రముఖులను డ్రగ్స్ కేసుల్లో ఇరికిస్తానంటూ బెదిరిస్తున్న ఎక్సైజ్ శాఖ కానిస్టేబుల్ ఉమామహేశ్వరరావును హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయన తనను ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌గా చెప్పుకుంటూ పలువురు సినీ ప్రముఖుల ఇళ్లకు వెళ్లి వేధింపులకు పాల్పడ్డాడు.

**ఇన్‌స్పెక్టర్‌గా నకిలీ హెూదా**

ఉమామహేశ్వరరావు కేవలం కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నప్పటికీ, తనను ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌గా చూపించుకునే ప్రయత్నం చేశాడు. తన వాట్సప్ ప్రొఫైల్‌లోనూ అదే హెూదాను ప్రదర్శించాడు.

**సినీ ప్రముఖులకు బెదిరింపులు**

తాను డ్రగ్స్ కేసుల అధికారిగా నటిస్తూ, “ఇంట్లో డ్రగ్స్ దొరికాయని కేసులో ఇరికిస్తాను” అంటూ పలువురు టాలీవుడ్ ప్రముఖులను బెదిరించాడు. ఈ బెదిరింపులు ఇటీవల మరింత పెరిగిపోవడంతో బాధితులు నగర పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**టాస్క్‌ఫోర్స్ అదుపులో ఉమామహేశ్వరరావు**

టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఉమామహేశ్వరరావు చేసిన చర్యలు, అతని బెదిరింపుల వ్యవహారంపై లోతుగా విచారణ కొనసాగుతోంది.




# ‘రంగీలా’కు 30 ఏళ్లు... ఊర్మిళ భావోద్వేగ పోస్ట్...

**సోషల్ మీడియాను ఊపేస్తున్న రంగీలా తాజా డ్యాన్స్**

ఒకప్పుడు తన అందం, అభినయంతో కుర్రకారు గుండెల్లో గిలిగింతలు పెట్టిన నటి ఊర్మిళ మటోండ్కర్, మళ్లీ ఆ పాత రోజుల్ని గుర్తుచేశారు. తాను స్టార్‌గా ఎదగడానికి కారణమైన ‘రంగీలా’ చిత్రం విడుదలై 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, ఆ చిత్రంలోని ఐకానిక్ పాటకు డ్యాన్స్ చేసి అభిమానులను ఆశ్చర్యపరిచారు. మూడు దశాబ్దాలైనా తనలో గ్రేస్ తగ్గలేదని నిరూపిస్తూ, ఆమె పంచుకున్న వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ఊర్మిళ తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ భావోద్వేగభరితమైన పోస్ట్ పెట్టారు. ‘రంగీలా’ సినిమాలోని సూపర్ హిట్ గీతం ‘రంగీలారే’కు స్టెప్పులేస్తున్న వీడియోను పంచుకున్నారు. “రంగీలా కేవలం ఒక సినిమా కాదు, అదొక గొప్ప అనుభూతి. ప్రతి పాటా ఓ వేడుక. ముప్పై ఏళ్ల క్రితం మిమ్మల్ని మంత్రముగ్ధుల్ని చేసిన ఈ సినిమా, ఈనాటికీ అదే శక్తితో ఆ మొదటి క్షణంలోకి తీసుకెళ్తుంది. కలలు కనే ధైర్యాన్నిచ్చి నన్ను ఆదరించిన మీ ప్రేమకు ధన్యవాదాలు” అని ఊర్మిళ తన మనసులోని మాటలను పంచుకున్నారు. 1995లో సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో వచ్చిన ‘రంగీలా’ అప్పట్లో ఓ ట్రెండ్‌సెట్టర్‌గా నిలిచింది. ఆమిర్ ఖాన్, జాకీ ష్రాఫ్, ఊర్మిళ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ రొమాంటిక్ మ్యూజికల్ డ్రామా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. ముఖ్యంగా ఈ చిత్రంతో ఊర్మిళ మటోండ్కర్ ఓవర్‌నైట్ స్టార్‌గా మారిపోయారు. ఆమె గ్లామర్, నటన యువతను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఊర్మిళ షేర్ చేసిన ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఎంతో మంది అభిమానులు, నెటిజన్లు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కామెంట్లు పెడుతున్నారు. ‘ఆమిర్ ఖాన్–ఊర్మిళ జోడీని మర్చిపోలేం’, ‘రంగీలా ఎప్పటికీ ఒక క్లాసిక్’ అంటూ తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. మొత్తానికి, 30 ఏళ్లయినా ‘రంగీలా’ మ్యాజిక్ ఏమాత్రం తగ్గలేదని ఊర్మిళ పోస్ట్ మరోసారి నిరూపించింది.



TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: stelugurastram2016@gmail.com, Phone No. 8074368339